RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD సంపుటి : 10 సంచిక : 346 శుక్రవారం 18 - 07 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

## ప్లాస్టిక్ దూరం పెడితే అనారోగ్యాలను దూరం పెట్టినట్టే

ప్లాస్టిక్ కు గుడ్ బై... ఆరోగ్యానికి హాయ్ చెప్తున్న హుస్నాబాద్!

గ్రామాలు ఆరోగ్యంగా ఉంటేనే, మనం దేశం ఆరోగ్యంగా ఉంటుందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు

ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సభ ప్రాంగణంలో వన మహోత్సవం గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మొక్కలు నాటారు

ఆరోగ్య కర జీవన విధానం కోసం ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని మహిళలకు సూచించారు రాష్ట్ర రవాణ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్




గ్రామాలు ఆరోగ్యంగా ఉంటేనే, మనం దేశం ఆరోగ్యంగా ఉంటుందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. హుస్నాబాద్ నియోజవర్గం కోహెడ మండల కేంద్రంలోని స్టీల్ బ్యాంక్ పంపిణీ కార్యక్రమం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సభ ప్రాంగణంలో వన మహోత్సవంలో భాగంగా గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మొక్కలు నాటారు. అదే విధంగా కోహెడ నుంచి వేములవాడ కు ఆర్టీసీ బస్సు సర్వీస్ ను గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్

- మిగతా 2 లో

## బనకచర్ల వల్ల ఏపీకి లాభం లేదు


2 లో

తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేతలు స్పందించలేదన్న కవిత

గోదావరి జలాలను ఏపీకి రేవంత్, ఉత్తమ్ అప్పజెప్పి వచ్చారని మండిపాటు

బనకచర్లను తక్షణమే ఆపకపోతే న్యాయ పోరాటంచేస్తామని హెచ్చరిక

కేంద్ర జలశక్తి మంత్రితో తెలంగాణ, ఏపీ ముఖ్యమంత్రుల సమావేశంలో పండుగ వాతావరణం కనిపించిందని విమర్శించారు

బనకచర్ల వల్ల ఏపీకి కూడా ఉపయోగం లేదు

## కేసీఆర్ కుటుంబం కడుపునిండా విషం పెట్టుకుని మాట్లాడుతోంది

- తుమ్మిడిహట్టి ప్రాజెక్టు కోసం మహారాష్ట్రలో పర్యటిస్తానన్న సీఎం రేవంత్ రెడ్డి
- కేసీఆర్ కుటుంబం కడుపునిండా విషం పెట్టుకుని మాట్లాడుతోందని విమర్శ
- కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి రాష్ట్రప్రభుత్వానికి తగిన సూచనలు ఇవ్వాలని, ఆయన ఇచ్చిన స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం
- రెండున్నర సంవత్సరాల్లో లక్ష ఉద్యోగాలు ఇచ్చి తీరుతామని అన్నారు
- బతుకమ్మ చీరలు, కేసీఆర్ కిట్ తప్ప పాత పథకాలన్నీ అమల్లోనే ఉన్నాయని గుర్తు చేశారు
- కిషన్‌రెడ్డితో కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు
- నిన్నటి ముఖ్యమంత్రుల భేటీలో మూడు అంశాలు పరిష్కారానికి వచ్చాయని రేవంత్ తెలిపారు



మాజీ సీఎం కేసీఆర్ కుటుంబం కడుపునిండా విషం పెట్టుకుని మాట్లాడుతోందని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి రాష్ట్రప్రభుత్వానికి తగిన సూచనలు ఇవ్వాలని, ఆయన ఇచ్చిన స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న రేవంత్‌రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. కిషన్‌రెడ్డితో కలిసి పని చేసేందుకు సిద్ధం : తుమ్మిడిహట్టి ప్రాజెక్టు కోసం మహారాష్ట్రలో పర్యటిస్తానని రేవంత్ రెడ్డి తెలిపారు. రెండున్నర సంవత్సరాల్లో లక్ష ఉద్యోగాలు ఇచ్చి తీరుతామని అన్నారు. బతుకమ్మ చీరలు, కేసీఆర్ కిట్ తప్ప పాత పథకాలన్నీ అమల్లోనే ఉన్నాయని గుర్తు చేశారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి లేఖలు

- మిగతా 2 లో

## 'పోలీసులను సంప్రదించకుండానే ఆర్సీబీ ఆహ్వానాలు'

- తొక్కిసలాటపై కర్ణాటక ప్రభుత్వం నివేదిక
- చిన్నస్వామి స్టేడియం వద్ద తొక్కిసలాటలపై కర్ణాటక సర్కార్ నివేదిక
- హైకోర్టుకు సమర్పించిన ప్రభుత్వం
- ఆర్సీబీ, ఈవెంట్ నిర్వహణ సంస్థ డీఎన్ఏ,కర్ణాటక క్రికెట్ అసోషియేషన్ మధ్య సరైన సమన్వయం లేకపోవడమే ప్రధాన కారణం'
- ఆర్సీబీ చేసిన ఆ పోస్ట్‌లకు విపరీతమైన స్పందన లభించిందని నివేదికలో పేర్కొంది
- అంచనాలకు మించి భారీ సంఖ్యలో ప్రజలు వచ్చారు


2 లో

## ఎన్నికల వేళ మరో 'ఫ్రీ' పథకాన్ని ప్రకటించిన బిహార్ సీఎం నీతీశ్



అసెంబ్లీ ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో సీఎం నీతీశ్ కుమార్ వరుసగా ఉచితాలను ప్రకటిస్తున్నారు. తాజాగా మరో ఫ్రీ పథకాన్ని తీసుకొచ్చారు.బిహార్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఓటర్లను ఆకట్టుకునేందుకు నీతీశ్ కుమార్ సర్కార్ వరుస హామీలను ప్రకటిస్తోంది. ఇప్పటికే మహిళలు, యువత లక్ష్యంగా కీలక ప్రకటనలు చేసిన నీతీశ్ కుమార్ తాజాగా మరో పథకాన్ని తీసుకొచ్చారు. 125 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నట్లు వెల్లడించారు. అలాగే రానున్న మూడేళ్లల్లో ప్రతి ఇంటికి సౌర విద్యుత్ ప్లాంట్లను కూడా ఏర్పాటు

- మిగతా 2 లో

- బిహార్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఓటర్లను ఆకట్టుకునేందుకు నీతీశ్ కుమార్ సర్కార్ వరుస హామీలను ప్రకటిస్తోంది
- 125 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నట్లు వెల్లడించారు
- రానున్న మూడేళ్లల్లో ప్రతి ఇంటికి సౌర విద్యుత్ ప్లాంట్లను కూడా ఏర్పాటు చేయాలని తమ ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు
- ఆగస్టు 1 నుంచి గృహ వినియోగదారులు 125 యూనిట్ల వరకు కరెంట్ బిల్లును చెల్లించాల్సిన అవసరం లేదు
- మళ్లీ అధికారంలోకి వస్తే మహిళలకు 35శాతం రిజర్వేషన్ కల్పిస్తామని ఇప్పటికే ప్రకటించారు


2 లో

## గాల్లో ఉండగానే ఇంజిన్ ఫెయిల్!

ఇండిగో విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్

దిల్లీ నుంచి గోవా వెళ్తున్న ఇండిగో విమానం ముంబయిలో అత్యవసర ల్యాండింగ్

విమానం ల్యాండ్ అయిన తర్వాత ప్రయాణికులు సురక్షితంగా దిగినట్లు ముంబయి విమానాశ్రయం ప్రతినిధి తెలిపారు

విమానంలో సాంకేతిక లోపం తలెత్తడం వల్లే ముంబయిలో విమానాన్ని ల్యాండ్ చేసినట్లు ఇండిగో ప్రతినిధి తెలిపారు

## రాయలసీమను రతనాలసీమ చేస్తాం

- రాయలసీమను రతనాలసీమ చేస్తాం
- హంద్రీ-నీవాకు నీటిని విడుదల చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- మల్యాల పంపింగ్ స్టేషన్ నుంచి సీమ జిల్లాలకు కృష్ణా జలాలు విడుదల
- సమస్య ఎదురైతే సవాలుగా తీసుకుని పని చేసే మనస్తత్వం తనదని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు
- అసాధ్యమైన ప్రక్రియను సుసాధ్యం చేసిన ఘనత తమదే
- నంద్యాల జిల్లాలో పర్యటించిన సీఎం చంద్రబాబు హంద్రీనీవా ఫేజ్-1 కాల్వల విస్తరణ పనులు పూర్తి కావడంతో నీరు విడుదల
- నీటి విడుదలతో రాయలసీమకు తాగు, సాగునీటి కష్టాలు తీరనున్నాయి
- 12 ఏళ్ల తర్వాత సీమకు 40 టీఎంసీల నీరు అందుబాటులోకి వచ్చింది
- సీమ చరిత్రను తిరగ రాయాలని తొలిసారి ఆలోచించిన వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు






సమస్య ఎదురైతే సవాలుగా తీసుకుని పని చేసే మనస్తత్వం తనదని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అసాధ్యమైన ప్రక్రియను సుసాధ్యం చేసిన ఘనత తమదే అన్నారు. రాయలసీమ రైతుల కుటుంబాల్లో మార్పు రావాలనేదే తన లక్ష్యమన్నారు. నంద్యాల జిల్లాలో పర్యటించిన సీఎం చంద్రబాబు హంద్రీనీవా ఫేజ్-1 కాల్వల విస్తరణ పనులు పూర్తి కావడంతో నీరు విడుదల చేశారు. జలహారతి ఇచ్చి జిల్లాలోని నందికొట్కూరు మండలం మల్యాల పంపింగ్ స్టేషన్‌లో మూడు మోటార్లను ఆన్ చేశారు.నీటి విడుదలతో రాయలసీమకు తాగు, సాగునీటి కష్టాలు తీరనున్నాయి. 12 ఏళ్ల తర్వాత సీమకు 40 టీఎంసీల నీరు అందుబాటులోకి వచ్చింది.

- మిగతా 2 లో

## ఫ్యాక్షన్ బాధిత కుటుంబానికి మంత్రి లోకేష్ అండ

- ఫ్యాక్షన్ బారిన పడి సర్వం కోల్పోయిన కుటుంబానికి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అండగా నిలిచారు
- మృతుడి కుటుంబ సభ్యులను మంత్రి లోకేష్ ఉండవల్లి నివాసానికి ఆహ్వానించారు
- కుటుంబానికి అండగా ఉంటానని, అన్ని విధాలుగా ఆదుకుంటామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు
- నివాసానికి పిలుపించుకుని తమ యోగక్షేమాలు వాకబు చేయడం పట్ల బోయ నరసింహులు కుటుంబసభ్యులు మంత్రి లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు



రాయలసీమలో ఫ్యాక్షన్ బారిన పడి నష్టపోయిన కుటుంబాలను ఉండవల్లి నివాసానికి పిలుపించుకుని మాట్లాడారు మంత్రి. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.ఫ్యాక్షన్ బారిన పడి సర్వం కోల్పోయిన కుటుంబానికి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అండగా నిలిచారు. రాయలసీమలో బోయ నరసింహులు కుటుంబం ఫ్యాక్షన్ భూతానికి బలి అయ్యింది. ప్రత్యర్థుల చేతుల్లో బోయ నరసింహులు సహా ముగ్గురు కిరాతకంగా హత్యకు గురయ్యారు.

- మిగతా 2 లో



## ఇవాళ మనసుకు చాలా సంతృప్తిగా ఉంది

హంద్రీ నీవా నీళ్లు విడుదల చేసిన సీఎం చంద్రబాబు

మల్యాల పంపింగ్ స్టేషన్ వద్ద రెండు మోటార్లు ఆన్ చేసిన వైనం

రైతన్నలకు మంచి చేసే కార్యక్రమం ఎప్పుడూ ప్రత్యేకమేనని వెల్లడి

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు హంద్రీ-నీవా సుజల స్రావంతి ఫేజ్-1 కాలువల నీటిని విడుదల చేశారు. నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం మల్యాల పంపింగ్ స్టేషన్ వద్ద గురువారం నాడు రెండు మోటార్లను ఆన్ చేసి, శ్రీశైలం బ్యాక్‌వాటర్స్ నుంచి కృష్ణా నది జలాలను రాయలసీమ జిల్లాలకు తరలించే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నిమ్మల రామనాయుడు, పయ్యావుల కేశవ్, బీసీ జనార్ధన్ రెడ్డి, ఎంపీ బైరెడ్డి శబరి తదితరులు పాల్గొన్నారు. దీనిపై సీఎం చంద్రబాబు సోషల్ మీడియాలో హర్షం వ్యక్తం చేశారు."మనసుకు చాలా

- మిగతా 2 లో

# సంపాదకీయం

## అన్నదాతలకు ఆసరాతోనే మంచి ఫలితాలు



తెలంగాణ రాష్ట్రం వ్యవసాయానికి సంబంధించిన అనేక అంశాలకు అనుకూలంగా ఉంది. కానీ చేయూత కరువవ్వడంతో రైతన్నలు పంట రుణాలు, సాగు, ఉత్పత్తి, పంట నిల్వ, మార్కెటింగ్, ఎగుమతులు వంటి అనేక విషయాల్లో వెనుకబడి ఉన్నారు. వారికి ప్రభుత్వం ఆసరానందిస్తే మెరుగైన ఫలితాలను సాధించవచ్చు.రాష్ట్ర వాతావరణం విత్తనోత్పత్తికి అనుకూలంగా ఉంది. సమశీతోష్ణ వాతావరణం ఉండడం వల్ల రాష్ట్రంలో ఉత్పత్తి చేసిన విత్తనాలు ప్రపంచంలోని ఏ వాతావరణంలోనైనా మొలకెత్తుతాయి. ఉత్తర భారతదేశంలోని పలు ప్రాంతాలకు అవసరమైన కూరగాయల విత్తనాలు, పశువుల మేత కోసం ఎర్రజొన్నలు మొదట తెలంగాణలోనే ఉత్పత్తి చేశారు. అనంతరం అనేక విత్తన కంపెనీలు స్థానిక రైతులకు ఆడ, మగ విత్తనాలు ఇచ్చి వాణిజ్యపరంగా విత్తనోత్పత్తి చేయిస్తున్నాయి. విత్తన కంపెనీలు, రైతుల మధ్య ఎలాంటి రాతపూర్వక అగ్రిమెంట్ లేదు. దీంతో కంపెనీలకు రైతులకు మధ్య ఉండే ప్రమోటర్స్ రైతులను మోసగించి కంపెనీలకు లాభం చేకూరుస్తున్నారు. రాష్ట్రంలో నేటికీ విత్తన చట్టం లేదు. 2004లో విత్తన చట్టం రూపొందించి, పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. కానీ కార్పొరేట్ల ఒత్తిళ్ల కారణంగా నేటికీ అది పెండింగ్‌లోనే ఉండిపోయింది. విత్తనచట్టం లేకపోవడం వల్లనే నాసిరకం విత్తనాల వ్యాపారం వ్యవస్థీకృతంగా సాగుతున్నది. ఈ సమస్యలను నివారించేందుకు తెలంగాణ ప్రభుత్వం విత్తనచట్టం తేవాలి.రాష్ట్రంలోని 125 లక్షల ఎకరాల సాగుభూమిలో రైతులు ఇప్పటికే 25 శాతం పంటలు వేశారు. కానీ రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ నేటికీ 'రుణ ప్రణాళిక'ను విడుదల చేయలేదు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు రుణమాఫీలు ప్రకటించడంతో బ్యాంకులు, సహకార సంఘాలు రుణ ప్రణాళికలు రూపొందించడంలో అలక్ష్యం ప్రదర్శిస్తున్నాయి. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం చిన్న, సన్నకారు రైతులకు మొత్తం పంట రుణాలల్లో 8.3శాతం ఇవ్వాలని రిజర్వ్ బ్యాంక్ అదేశించినా బ్యాంకులు ఆ ఆదేశాలను పాటించడం లేదు. దాంతో రైతులు ప్రైవేట్ రుణాలపై ఆధారపడాల్సి వస్తోంది. రైతు బీమా, పంటల బీమా ప్రీమియంలను ప్రభుత్వం ఇంత వరకూ చెల్లించలేదు. పంటల బీమా, ప్రీమియంను జూల్కె 30లోపు కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలి. అప్పుడే ప్రధాని ఫసల్ బీమా పథకం రైతులకు వర్తిస్తుంది. గ్రామీణ ప్రాంతంలోని కూలీలు పట్టణాలకు వలస వెళ్లడంతో, వ్యవసాయ పనులకు కూలీలు దొరకడం లేదు. ఈ సమస్యకు పరిష్కారంగా... ప్రభుత్వం మండల స్థాయిలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, వ్యవసాయానికి అవసరమైన చిన్న చిన్న యంత్రాలను రైతులకు అందుబాటులో ఉంచాలి. సబ్సిడీతో పాటు రుణసౌకర్యం కల్పించి యంత్రాల కొనుగోలుకు రైతులను ప్రోత్సహించాలి. ప్రభుత్వం పలు పంటల ప్రదర్శనా క్షేత్రాలను ఏర్పాటు చేసి, రైతులను వాటి పర్యటనకు తీసుకెళ్లాలి. మెట్టపంటలతో పాటు ప్రధానంగా హార్టికల్చర్ పంటల ప్రదర్శన క్షేత్రాలను విరివిగా ఏర్పాటు చేయాలి. ఎగుమతి ఆధారిత పంటలను ప్రదర్శించాలి. నర్సరీలను ఏర్పాటు చేసి, రైతులకు అవసరమైన పంటల మొక్కలను అందించాలి.రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఆదాయాన్ని పెంచడానికి వ్యవసాయోత్పత్తుల ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయాలి. ముడి ఉత్పత్తులకు బదులు బియ్యం, పప్పులు, నూనెలు, పండ్ల రసాలు, మిరప, పత్తి ఉప ఉత్పత్తులు, పాల ఉప ఉత్పత్తులు తయారు చేయడానికి అవసరమైన ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయాలి. ఈ యూనిట్లకు బ్యాంకులు, కార్పొరేషన్‌లు సహకరించాలి. రాష్ట్ర అవసరాలకు పోగా మిగిలిన ప్రాసెసింగ్ చేసిన ఉత్పత్తులను ఎగుమతి చేయాలి. వ్యవసాయోత్పత్తులు పెరగాలంటే రైతులకు భూములపై హక్కులు చట్టబద్ధంగా ఉండాలి. నేటికి 15 లక్షల మందికి పాస్ పుస్తకాలు లేవు. భూ భారతి చట్టం ద్వారా రైతుల భూ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి.రాష్ట్రంలో అన్ని రకాల పంటలు కలిపి ఏడాదికి దాదాపు 3.8 కోట్ల టన్నుల పంట ఉత్పత్తి అవుతోంది. ఇందులో కొన్ని పంటలకు శీతల గిడ్డంగులు అవసరం. మార్కెట్ మాంద్యంలో ఉన్నప్పుడు పంటను నిల్వ చేసుకుని, ధర పెరిగినప్పుడు అమ్ముకోవడానికి వీలుగా రైతులకు గోదాముల సౌకర్యం కల్పించాలి. రాష్ట్ర అవసరాలకు మించిన పంట ఉత్పత్తులను ఎగుమతి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఒక మార్కెటింగ్ శాఖను ఏర్పాటు చేయాలి. పంట ఉత్పత్తుల్లో క్రిమి సంహారక మందుల మోతాదు పెరగకుండా శాస్త్రవేత్తలతో రైతులకు సలహాలు ఇప్పించాలి. నాణ్యమైన పంటను ఉత్పత్తి చేసేలా రైతులను చైతన్యవంతం చేయాలి. రైతే రాజు కాబట్టి రైతు సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలి.

# రాయలసీమను రతనాలసీమ చేస్తాం

మొదటిపేజీ తరువాయి – జలవనరులశాఖ ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను సీఎం తిలకించారు. ప్రాజెక్టు అలైన్‌మెంట్, ఆయకట్టు, కృష్ణా రివర్ బేసిన్ మ్యాప్‌లను పరిశీలించారు. పంపింగ్ స్టేషన్ వ్యూపాయింట్ నుంచి నీటి విడుదలను వీక్షించారు. అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడుతూ హంద్రీనీవా నీటితో బాగుపడే రైతులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. రాయలసీమకు నీరిచ్చానన్న తృప్తి ఎప్పటికీ మరిచిపోలేనన్నారు.6 లక్షల ఎకరాలకు సాగునీరు : తాను రాయలసీమలోనే పుట్టానని, ఇక్కడే పెరిగానని గుర్తు చేసుకున్నారు. రాయలసీమ కరవు, కష్టాలు, ప్రజల బాధలు తనకు తెలుసన్నారు. అనంతపురంలో కరవు వస్తే గడ్డి తెచ్చి పశువులను కాపాడిన పార్టీ తమదన్నారు. రాయదుర్గం ఎడారిగా మారకుండా చర్యలు తీసుకున్నామని గుర్తు చేశారు. సీమ చరిత్రను తిరగ రాయాలని తొలిసారి ఆలోచించిన వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. హంద్రీనీవా, గాలేరునగరి, తెలుగుగంగకు శ్రీకారం చుట్టింది ఎన్టీఆరే అన్నారు.రాయలసీమకు నీరిచ్చాకే చెన్నైకు నీళ్లు ఇస్తానని ఎన్టీఆర్ చెప్పారని గుర్తు చేశారు. హంద్రీనీవాకు గతంలో తానే శ్రీకారం చుట్టానన్నారు. హంద్రీనీవా నీరు 550 కి.మీ. ప్రవహించి చిత్తూరు, కుప్పం వరకు వెళ్తాయన్నారు. హంద్రీనీవా ద్వారా 6 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. మల్యాల ద్వారా సుమారు 4 టీఎంసీల నీరు తీసుకెళ్లవచ్చని తెలిపారు." రాజకీయాలు, సమస్యలు ఎప్పుడూ ఉంటాయి. బచావత్ ట్రైబ్యునల్ ప్రకారం సీమకు నీళ్లు ఇచ్చిన నాయకుడు ఎన్టీఆర్. క్లైమోర్?మైన్స్ కూడా నన్ను ఏమీ చేయలేకపోయాయి, వీళ్లేం చేస్తారు. రాయలసీమలో అన్ని రకాల వనరులు ఉన్నాయి. రాయలసీమలో ప్రపంచస్థాయి రోడ్లు ఉన్నాయి, ఎక్కడికైనా సులువుగా వెళ్లవచ్చు. వైఎస్సార్సీపీ హయాంలో ఐదేళ్లపాటు ఒక్క గుంత కూడా పూడ్చలేదు. రాష్ట్రంలోని ఆర్అండ్‌బీ రోడ్లను అందంగా మారుస్తాం. చెప్పిన ప్రతిమాట నిలబెట్టుకున్నా. పింఛను రూ.వెయ్యి పెంచేందుకు ఐదేళ్ల సమయం తీసుకున్నారు. మేం వచ్చాక ఒకేసారి రూ.వెయ్యి పెంచి పింఛను ఇచ్చాం. దివ్యాంగుల పింఛను ఒకేసారి రూ.6 వేలకు పెంచిన ఘనత మాదే. పిల్లలందరికీ తల్లికి వందనం ఇస్తామని చెప్పి మాట నిలబెట్టుకున్నాం. ఇదీ మన విధానం, మన విశ్వసనీయత. పేదవాడికి అన్నం పెట్టే అన్న క్యాంటీన్లు మూసేశారు. మేం వచ్చాక మళ్లీ 207 అన్న క్యాంటీన్లు ప్రారంభించాం. నేను వచ్చాక 21 దేవాలయాల్లో అన్నదానం ప్రారంభించా. ఐదేళ్లపాటు ఒక్క టీచర్ పోస్టును భర్తీ చేయలేదు. టీచర్ లేకుండా పిల్లలకు చదువు ఎలా వస్తుంది."సీమలోని రైతుల కుటుంబాల్లో మార్పు : కృష్ణగిరి, పత్తికొండ, జీడిపల్లి, పీఏబీఆర్‌కు నీరిచ్చే అవకాశం వస్తుందన్నారు చంద్రబాబు. గొల్లపల్లి, చెర్లోపల్లి, మదనపల్లె, చిత్తూరుకు నీరిచ్చే అవకాశం ఉంటుందన్నారు. సమస్య ఎదురైతే సవాలుగా తీసుకుని పనిచేసే మనస్తత్వం తనదన్నారు. వేరే రాష్ట్రానికి పోతున్న కియాను అనంతపురం తీసుకొచ్చామని గుర్తు చేశారు. 8 నెలల్లో గొల్లపల్లి పూర్తి చేసి కియాకు నీళ్లు ఇచ్చిన ఘనత తమదన్నారు. రాయలసీమ రైతుల కుటుంబాల్లో మార్పు రావాలనేదే తన లక్ష్యమన్నారు. ఉమ్మడి కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాల్లో 6 లక్షల ఎకరాలకు నీరివ్వచ్చన్నారు. అసాధ్యమైన ప్రక్రియను సుసాధ్యం చేసిన ఘనత తమదన్నారు. ఒక్క ఛాన్స్ అంటూ వచ్చి ఐదేళ్లపాటు రాష్ట్రాన్ని నాశనం చేశారని మండిపడ్డారు. రాష్ట్రానికి పేరు రావాలని, ప్రజల జీవితాలు బాగుపడాలని నిత్యం కోరుకుంటానని తెలిపారు. వైఎస్సార్సీపీ రాయలసీమకు రూ.2 వేల కోట్లు కూడా ఖర్చు చేయలేదన్నారు.కళకళలాడుతున్న జలాశయాలు : అన్ని ప్రాజెక్టులు పూర్తి చేసింది తమ ప్రభుత్వమే అని చంద్రబాబు తెలిపారు. తమ హయాంలోనే పోతిరెడ్డిపాడు, ముచ్చుమర్రి, గండికోట వచ్చాయన్నారు. నదులు అనుసంధానం జరగాలనేది తన జీవిత ఆశయమన్నారు. పోలవరం పూర్తి చేసి నదులు అనుసంధానిస్తే కరవు అనే మాటే ఉండదన్నారు. ఇప్పుడు రాయలసీమలోని అన్ని జలాశయాలు కళకళలాడుతున్నాయని తెలిపారు. రాయలసీమను రతనాలసీమగా మారుస్తామనే ధైర్యం వచ్చిందన్నారు. శ్రీశైలం నుంచి ఎస్ఆర్‌బీసీ, ముచ్చుమర్రి, మల్యాల కాలువలు వస్తాయన్నారు. హంద్రీనీవా నుంచి అనంతపురం, పత్తికొండ, గొల్లపల్లికి మరో కాలువ వెళ్తుందన్నారు.ఏ సీఎం చేయని ద్రోహం జగన్ చేశారు : ఈ సందర్భంగా నీటిపారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ, రాయలసీమకు ఏ సీఎం చేయని ద్రోహం జగన్ చేశారన్నారు. ఐదేళ్లలో జగన్ చేయలేని పనిని ఏడాదిలోనే చంద్రబాబు చేసి చూపించారని తెలిపారు. హంద్రీనీవాకు నీరు ఇస్తామన్న మాట నిలబెట్టుకున్న ప్రభుత్వం తమదన్నారు. హంద్రీనీవాకు రూ.3,890 కోట్లు ఖర్చుపెట్టి 8 లక్షల ఎకరాలకు నీరందిస్తున్నామన్నారు. అనంతరం ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ, రాయలసీమలో అరాచకం సృష్టించాలని మాజీ సీఎం జగన్ చూస్తున్నారని అన్నారు. మన జీవితాల్లో వెలుగులు నింపేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని చెప్పారు. బనకచర్లపై జగన్ మాటలను చరిత్ర క్షమించదన్నారు. కేవలం 100 రోజుల్లోనే హంద్రీనీవా కాల్వ సామర్థ్యాన్ని 12 పంపులకు పెంచామని గుర్తుచేశారు. వైఎస్సార్సీపీ హయాంలో గంప మట్టి కూడా తీయలేని పరిస్థితి నెలకొందన్నారు. జగన్ మళ్లీ పాలెగాళ్ల సంస్కృతిని ప్రోత్సహిస్తున్నారన్నారు.రాయలసీమను అభివృద్ధి చేసింది టీడీపీ పార్టీయే అన్నారు. వైఎస్సార్సీపీ నేతలు రౌడీ రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు.

# కేసీఆర్ కుటుంబం కడుపునిండా విషం పెట్టుకుని మాట్లాడుతోంది

మొదటిపేజీ తరువాయి – రాయడం కాదని, ప్రణాళికతో ముందుకు రావాలని సూచనలు చేశారు. కిషన్‌రెడ్డితో కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.పరిష్కరించలేని అంశాలపై మళ్లీ చర్చిస్తాం : నిన్నటి ముఖ్యమంత్రుల భేటీలో మూడు అంశాలు పరిష్కారానికి వచ్చాయని రేవంత్ రెడ్డి తెలిపారు. బనకచర్ల సహా అన్ని అంశాలపై అధ్యయన కమిటీని వేశామని, కమిటీ పరిష్కరించలేని అంశాలపై సీఎంలం మళ్లీ చర్చిస్తామని చెప్పారు. నదుల అనుసంధానం కోసం కేంద్రం ప్రయత్నిస్తోందని, ఇచ్చంపల్లి నుంచి కావేరికి అనుసంధించాలనే ప్రతిపాదన ఉందని పేర్కొన్నారు.కేటీఆర్ నాయకత్వాన్ని కవిత ఒప్పుకోవట్లేదు : ప్రతిపక్షనేత పదవి ఇవ్వాలని కేసీఆర్‌ను ఆయన కుమారుడు, మాజీ మంత్రి కేటీఆర్ అడుగుతున్నారని, కేటీఆర్ కోరికను కేసీఆర్ ఒప్పుకోవడం లేదని సీఎం అన్నారు. సొంత వివాదాలతోనే కేసీఆర్ కుటుంబానికి సరిపోతోందని, కేటీఆర్ నాయకత్వాన్ని కవిత ఒప్పుకోవట్లేదని తెలిపారు.కేసీఆర్‌తోనే చర్చిస్తాను : కేంద్రం పిలిచినప్పుడు వెళ్లకుండా కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు వెళ్లాలా, ఫామ్‌హౌసులకు వెళ్తే సమస్యలెలా పరిష్కారమవుతాయని సీఎం ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లో ఏపీ మంత్రి లోకేశ్‌ను కేటీఆర్ చీకట్లో ఎందుకు కలిశారని ప్రశ్నించారు. కేదార్‌తో కలిసి కేటీఆర్ దుబాయిలో డ్రగ్స్ తీసుకున్నారని, డ్రగ్స్ కలగలిపి తీసుకోవడం వల్లే కేదార్ మరణించాడని, కేదార్ మరణంపై పూర్తి నివేదిక ఉందని అన్నారు. మద్యంలో కాక్‌టెయిల్ విన్నామని, డ్రగ్స్‌లో కాక్‌టెయిల్ వినలేదని, డ్రగ్స్ విషయంలో తొలిసారి కాక్‌టెయిల్ అని వింటున్నామని తెలిపారు. అవసవమైనప్పుడు కేదార్ మరణ కారణాల రిపోర్టు బయటపెడతామని అన్నారు. కేదార్ మరణ కారణాల రిపోర్టు అసెంబ్లీలో పెట్టడానికీ సిద్ధమేనని, తాను చర్చిస్తానంటోంది ప్రతిపక్షనేత కేసీఆర్‌తో మాత్రమేనని, కేటీఆర్‌తో కాదని వెల్లడించారు.కిషన్ రెడ్డి సమాధానం చెప్పాలి : హైకోర్టు పర్యవేక్షణలో ఫోన్ ట్యాపింగ్ విచారణ జరుగుతోందని గుర్తు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసు సీబీఐకి ఇవ్వాలని కొందరు అడుగుతున్నారని అన్నారు. ప్రభాకర్‌రావుని రప్పించడంలో కేంద్రం ఏడాదిన్నర ఆలస్యం చేసిందని, రాష్ట్ర దర్యాప్తులో ఏం తప్పులున్నాయో ఎత్తి చూపించండని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో దర్యాప్తు జరుగుతున్న పలు కేసులు ఈడీ తీసుకుందని, ఈ కేసుల విచారణలో పురోగతి ఎందుకు లేదన్నారు. దీనిపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సమాధానం చెప్పాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు.ప్రతిపక్షనేతగా కేసీఆర్ దిల్లీకి వెళ్లవచ్చనని, రాష్ట్రం కోసం కేసీఆర్ పని చేస్తానంటే ఎవరూ అడ్డుకోరని అన్నారు. గతంలో డ్రగ్స్ కేసులో హైకోర్టు నుంచి స్టే తెచ్చుకుంది తాను కాదని, ఛాలెంజ్ చేయడం కోర్టుకెళ్లి స్టే తెచ్చుకోవడం కేటీఆర్‌కు అలవాటే అని ఎద్దేవా చేశారు. శాఖాపరమైన విచారణలు రాత్రికి రాత్రి పూర్తి కావన్నారు.ముందు అక్కడ రద్దు చేయండి : బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అమలుపై తమకో వ్యూహం ఉందని రేవంత్ రెడ్డి తెలిపారు. 2018లో కేసీఆర్ పంచాయితీ రాజ్ చట్టంలో మార్పులు చేశారని, 50శాతం రిజర్వేషన్లు వద్దని చట్టంలో మార్పులు చేశారని, 2014 ముందు 34 శాతం ఉన్న రిజర్వేషన్లను 23 శాతానికి కుదించారని తెలిపారు. రిజర్వేషన్ల కుదింపును సవరిస్తూ ఆర్డినెన్స్ తీసుకొచ్చామని అన్నారు. ఆర్డినెన్సుపై అవగాహన లేకుండా చాలామంది మాట్లాడుతున్నారని ఆరోపించారు. ముస్లిం రిజర్వేషన్లు స్వాతంత్రం వచ్చినప్పటి నుంచే ఉన్నాయని, ముస్లింలకు బీసీ-ఇ గ్రూపులో రిజర్వేషన్లు ఉన్నాయని, బీజేపీ రాష్ట్రాల్లోనూ ముస్లింలకు రిజర్వేషన్లు అమలవుతున్నాయని చెప్పారు. గుజరాత్, యూపీ, మహారాష్ట్రలో ముస్లిం రిజర్వేషన్లు ఉన్నాయని గుర్తు చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ముస్లిం రిజర్వేషన్లు ఎత్తేసిన తర్వాతే కిషన్‌రెడ్డి మాట్లాడాలని రేవంత్ రెడ్డి సూచించారు.

# 'పోలీసులను సంప్రదించకుండానే ఆర్సీబీ ఆహ్వానాలు'

మొదటిపేజీ తరువాయి – బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జరిగిన విజయోత్సవ సభకు పోలీసుల అనుమతి తీసుకోకుండానే ప్రజలను ఆర్సీబీ ఆహ్వానించినట్లు కర్ణాటక ప్రభుత్వం తెలిపింది. జూన్ 4న జరిగిన తొక్కిసలాట ఘటనపై హైకోర్టుకు కర్ణాటక ప్రభుత్వం నివేదిక సమర్పించింది.'2009 నాటి నగర ఉత్తర్వుల ప్రకారం, పబ్లిక్ ఈవెంట్స్‌కు ముందుగా పోలీసులు నుంచి అధికారిక అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. అయితే ఆర్సీబీ కేవలం పోలీసులకు సమాచారం మాత్రమే ఇచ్చింది. అనుమతి కోరలేదు. అందుకే పోలీసులు అనుమతి నిరాకరించారు. అయితే పోలీసులను సంప్రదించకుండానే ఆర్సీబీ తన అధికారిక ఎక్స్ ఖాతాలో విక్టరీ పరేడ్ గురించి పలుమార్లు పోస్టు పెట్టింది. జూన్ 4న ఉదయం 7:01 గంటలకు తమ అధికారిక సోషల్ మీడియా ఖాతాల్లో ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, ఎక్స్?లో పోస్ట్ చేసింది. ఆ తర్వాత ఉదయం 8 గంటలకు మళ్లీ ఇదే విషయాన్ని స్పష్టం చేసింది. అదేరోజు 8:55 గంటలకు, విరాట్ కోహ్లీ వీడియో సందేశం ద్వారా బెంగళూరువాసులను వేడుకలకు ఆహ్వానించారు. 3:14 గంటలకు చివరి పోస్టులో విజయోత్సవ ర్యాలీ విధానసౌధ నుంచి చిన్నస్వామి స్టేడియం దాకా సాగుతుందని పేర్కొన్నారు. ఇందులోనే shop.royalchallengers.com లో ఉచిత పాస్?లు లిమిటెడ్ ఎంట్రీలో అందుబాటులో ఉంటాయని పేర్కంది. అంతకు ముందు పోస్టులు ఆధారంగా చూస్తే ఈవెంట్?కు అందరికీ ఉచితం విషయం అర్థమవుతోంది' అని హైకోర్టుకు సమర్పించిన నివేదికలో కర్ణాటక సర్కార్ వెల్లడించింది.

**'వారి వైఫల్యం వల్లే తొక్కిసలాట'**

ఆర్సీబీ చేసిన ఆ పోస్టులకు విపతరీతమైన స్పందన లభించిందని నివేదికలో పేర్కొంది. 'మొదటి పోస్టుకు 16 లక్షలు, రెండవ పోస్టుకు 4.26 లక్షలు, మూడవ పోస్టుకు 7.6 లక్షలు, నాలుగోవ పోస్ట్‌కు 17 లక్షల వ్యూస్ వచ్చాయి. అంచనాలకు మించి భారీ సంఖ్యలో ప్రజలు వచ్చారు. జూన్ 4న మధ్యాహ్నం 3:14 గంటలకు రద్దీ ఎక్కువగా ఉంది. అదే సమయంలో నిర్వాహకులు అకస్మాత్తుగా పాసులు అవసరమని ప్రకటించారు. దీంతో అప్పటికే అక్కడికి చేరుకున్నవారు గందరగోళానికి గురయ్యారు. ఈ నేపథ్యంలో వేడుక నిర్వాహకులు గేట్లు తెరిచే క్రమంలో తొక్కిసలాట జరిగింది. ఆర్సీబీ, ఈవెంట్ నిర్వహణ సంస్థ డీఎన్ఏ, కర్ణాటక క్రికెట్ అసోషియేషన్ మధ్య సరైన సమన్వయం లేకపోవడమే ప్రధాన కారణం' అని నివేదికలో పేర్కొంది. ఈ ఘటన తర్వాత కర్ణాటక ప్రభుత్వం జూన్ 5న ఉన్నతాధికారులను సస్పెండ్ చేసింది. దీనిపై దర్యాప్తు చేసేందుకు రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తి నేతృత్వంలో ఏకసభ్య కమిటీని ఏర్పాటు చేసింది. తొక్కిసలాటలో 11 మంది మృతి చెందారు.

# ఎన్నికల వేళ మరో 'ఫ్రీ' పథకాన్ని ప్రకటించిన బిహార్ సీఎం నీతీశ్

మొదటిపేజీ తరువాయి –
చేయాలని తమ ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు.'మేం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అందరికీ సరసమైన ధరలకు విద్యుత్‌ను అందిస్తున్నాం. ఇప్పుడు మరో కీలక నిర్ణయం తీసుకున్నాం. ఆగస్టు 1 నుంచి గృహ వినియోగదారులు 125 యూనిట్ల వరకు కరెంట్ బిల్లును చెల్లించాల్సిన అవసరం లేదు. అంటే జులై నెల బిల్లు సైతం చెల్లించాల్సిన పని లేదు. దీని వల్ల రాష్ట్రంలో మొత్తం 1.67 కోట్ల కుటుంబాలకు లబ్ధి చేకూరుతుంది. రానున్న మూడేళ్లలో గృహ వినియోగదారుల సమ్మతితోనే ప్రతి ఇంటిపై సౌర విద్యుత్ ప్లాంట్?ను ఏర్పాటు చేయాలని మేం నిర్ణయించాం. కుటిర్ జ్యోతి పథకం కింద అత్యంత పేద కుటుంబాలకు సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు అయ్యే మొత్తం ఖర్చును రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుంది. మిగతా వారికి అందుబాటు ధరల్లోనే వీటిని అందజేస్తాం. రాష్ట్రంలో 10వేల మెగావాట్ల వరకు సౌరశక్తి ఉత్పత్తి చేయాలని మేం లక్ష్యంగా పెట్టుకున్నాం' అని సీఎం నీతీశ్ కుమార్ తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీలు ఉన్న ఉపాధ్యాయుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని తెలిపారు. నియామక ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు తెలిపినట్లు ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఇక తమ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తే మహిళలకు 35శాతం రిజర్వేషన్ కల్పిస్తామని ఇప్పటికే ప్రకటించారు. రాష్ట్రంలో శాశ్వత నివాసితులుగా ఉన్న మహిళలకు ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో భాగంగా ప్రతి విభాగంలోని అన్ని పోస్టులకు ఆ ప్రత్యేక రిజర్వేషన్ వర్తిస్తుందని నీతీశ్ కుమార్ పేర్కొన్నారు. దీంతో వచ్చే ఐదేళ్లలో కోటి ఉద్యోగాలను కల్పించడమే

# గాల్లో ఉండగానే ఇంజిన్ ఫెయిల్!

మొదటిపేజీ తరువాయి – దిల్లీ నుంచి గోవాకు వెళ్తున్న ఇండిగో విమానం ఇంజిన్‌లో సమస్య తలెత్తడం వల్ల ముంబయి విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండ్ అయ్యింది. ముంబయిలో ల్యాండ్ చేసినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ప్రయాణికులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నాయి.అధికారులు తెలిపిన వివరాలు ప్రకారం, విమానం ల్యాండ్ అయిన తర్వాత ప్రయాణికులు సురక్షితంగా దిగినట్లు ముంబయి విమానాశ్రయం ప్రతినిధి తెలిపారు. ప్రయాణికులను ప్రత్యామ్నాయ విమానాల ద్వారా దిల్లీకి తరలించేందుకు ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. దీని వల్ల విమానాశ్రయ కార్యకలాపాలపై ఎటువంటి ప్రభావం పడలేదని తెలిపారు.ఈ విమానంలో ఉన్న రెండు ఇంజిన్?లో ఒకటి పనిచేయకపోవడం వల్ల విమానాన్ని ముంబయికి మళ్లించాల్సి వచ్చిందని సంబంధిత వర్గాలు తెలిపాయి. దీంతో అత్యవసర పరిస్థితిని ప్రకటించామని పేర్కొన్నాయి. అయితే ఈ విమానంలో సాంకేతిక లోపం తలెత్తడం వల్లే ముంబయిలో విమానాన్ని ల్యాండ్ చేసినట్లు ఇండిగో ప్రతినిధి తెలిపారు. అయితే విమానంలో ప్రయాణికులు ఎంతమంది ఉన్నారో అనే విషయాన్ని వెల్లడించలేదు. అలాగే ఎందుకు సాంకేతిక లోపం తలెత్తిందో కూడా చెప్పలేదు. ఇటీవల అహ్మదాబాద్? విమానం ప్రమాదం తర్వాత పలు విమానాల్లో సాంకేతిక సమస్యలు తలెత్తాయి. దీంతో విమానాలను దారి మళ్లించి అత్యవసరంగా ల్యాండ్ చేశారు. తాజాగా జూన్ 15న ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఘజియాబాద్ నుంచి బంగాల్‌లోని కోల్‌కతాకు వెళ్లాల్సిన విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. దీన్ని వెంటనే గుర్తించిన సంస్థ అప్రమత్తమై ప్రయాణాన్ని నిలిపివేసింది. దీంతో రన్‌వేపైనే విమానం ఉండాల్సి వచ్చింది. ప్రయాణం ఆలస్యమవుతుందని తెలిపి, ప్రయాణికులకు రీషెడ్యూల్ లేదా రీఫండ్ చేస్తామని ఎయిరిండియా సంస్థ వెల్లడించింది.ఘటనపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో ప్రాథమిక నివేదికను విడుదల చేసింది. ఇంధన సరఫరా నియంత్రించే రెండు ఫ్యూయల్ స్విచ్‌లు ఆఫ్ అయినట్లు నివేదికలో పేర్కొంది. దీంతో ఎయిర్ ఇండియా సంస్థ తమ బోయింగ్ 787-8 విమానాల్లో ఇంధన స్విచ్‌ల తనిఖీలు నిర్వహించింది. అవిమానయాన నియంత్రణ సంస్థ డీజీసీఏ ఇచ్చిన ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహించిన ఎయిర్ ఇండియా అన్నీ సజావుగానే ఉన్నట్లు ఎలాంటి లోపం లేదని వెల్లడించింది.

# బనకచర్ల వల్ల ఏపీకి లాభం లేదు

మొదటిపేజీ తరువాయి –తీన్మార్ మల్లన్న తనపై చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేతలు స్పందించలేదని ఆ పార్టీ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని చెప్పారు. బీఆర్ఎస్ నేతలు తన దారికి రావాల్సిందేనని సంచలన వ్యాఖ్యలు చేశారు. బీసీ రిజర్వేషన్లపై రెండు బిల్లులు పెట్టాలని తొలుత డిమాండ్ చేసింది తానేనని కవిత చెప్పారు. కేంద్ర జలశక్తి మంత్రితో తెలంగాణ, ఏపీ ముఖ్యమంత్రుల సమావేశంలో పండుగ వాతావరణం కనిపించిందని విమర్శించారు. ఈ సమావేశంలో తొలి చర్చ బనకచర్ల అంశంపైనే జరిగిందని... గోదావరి జలాలను సీఎం రేవంత్ , మంత్రి ఉత్తమ్ ఏపీకి అప్పజెప్పి వచ్చారని మండిపడ్డారు. టెలిమెట్రీలను ఏర్పాటు చేసే అంశంలో విషయం లేదు. బనకచర్ల వల్ల ఏపీకి కూడా ఉపయోగం లేదని... కేవలం కాంట్రాక్టర్ల కోసమే కుట్రపూరితంతా ఆ ప్రాజెక్టును చేపడుతున్నారని ఆరోపించారు. బనకచర్లను తక్షణమే ఆపకపోతే తెలంగాణ జాగృతి న్యాయ పోరాటం చేస్తుందని హెచ్చరించారు.

## ఫ్యాక్షన్ బాధిత కుటుంబానికి మంత్రి లోకేష్ అండ

మొదటిపేజీ తరువాయి – ఈ క్రమంలో బోయ నరసింహులు కుటుంబాన్ని మంత్రి లోకేష్.. ఉండవల్లి నివాసానికి పిలుపించుకుని మాట్లాడారు. కుటుంబానికి అండగా ఉంటానని, అన్ని విధాలుగా ఆదుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.కాగా.. రాయలసీమలో ఫ్యాక్షన్ బారిన పడి నష్టపోయిన కుటుంబాలను ఉండవల్లి నివాసానికి పిలుపించుకుని మాట్లాడారు మంత్రి. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా ధర్మవరం నియోజకవర్గం కామిరెడ్డిపల్లికి చెందిన దాసరి నరసింహులు టీడీపీలో మొదటి నుంచి క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. దీంతో ప్రత్యర్థులు దారి కాచి 2011లో ద్విచక్రవాహనంపై వెళ్తున్న బోయ నరసింహులు సహా అతని కుమారుడు, కుమార్తెను దారుణంగా హత్య చేయడం సంచలనం సృష్టించింది. ఫ్యాక్షన్ బారిన పడి బోయ నరసింహులు కుటుంబం ఎంతో నష్టపోయింది.అప్పట్లో పార్టీ అధినేత చంద్రబాబు ఆ కుటుంబానికి అండగా నిలిచారు. ఇప్పుడు మృతుడి కుటుంబ సభ్యులను మంత్రి లోకేష్ ఉండవల్లి నివాసానికి ఆహ్వానించారు. అన్ని విధాల అండగా ఉంటానని హామీ ఇచ్చారు. నాటి ఫ్యాక్షన్ హత్యా ఘటనలో రెండు నిలల చిన్నారి మృత్యుంజయుడిగా బయటపడ్డాడు. సదరు బాలుడిని మంత్రి ఆప్యాయంగా పలకరించారు. బాలుడి చదువు వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాగా చదువుకుని ఉన్నతస్థాయికి వెళ్లాలని, తాను కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఉండవల్లి నివాసానికి పిలుపించుకుని తమ యోగక్షేమాలు వాకబు చేయడం పట్ల మంత్రి నారా లోకేష్‌కు బోయ నరసింహులు కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఇవాళ మనసుకు చాలా సంతృప్తిగా ఉంది

మొదటిపేజీ తరువాయి – సంతోషంగా, సంతృప్తిగా ఉంది. రాయలసీమ ప్రాంతానికి నీళ్లిచ్చి రైతన్నలకు మంచి చేసే కార్యక్రమంలో కలిగే సంతోషం ఎప్పుడూ ప్రత్యేకమే. రాయలసీమకు జీవనాడి హంద్రీనీవా ప్రధాన కాలువ విస్తరణ పనులు శరవేగంగా చేశాం. మొదటి ఫేజ్ పూర్తి చేసి మల్యాల పంపింగ్ స్టేషన్ నుంచి నీటిని విడుదల చేశాం. హంద్రీనీవా ప్రధాన కాలువ సామర్థ్యాన్ని 2200 క్యూసెక్కుల నుంచి 3850 క్యూసెక్కులకు పెంచడం వల్ల సీమ రైతాంగానికి ఎంతో మేలు జరుగుతుంది. రికార్డు స్థాయిలో ఈ పనులు పూర్తి చేయడంలో భాగస్వాములు అయిన ప్రతి ఒక్కరికీ అభినందనలు, ధన్యవాదాలు. ఇదే స్ఫూర్తితో త్వరలోనే ఫేజ్ 2 పనులు పూర్తి చేద్దాం. నాలుగు ఉమ్మడి జిల్లాల్లో 6 లక్షల ఎకరాలకు సాగునీరు, 33 లక్షల మందికి తాగునీటిని అందించే ప్రాజెక్టును పూర్తి చేస్తాం. నీళ్లిస్తే రైతులు బంగారం పండిస్తారు. సంపద సృష్టికి మూలమైన జలాన్ని ప్రతి ఎకరాకు అందిచాలనే సంకల్పాన్ని అందరి దీవెనలతో సహకారంతో నేరవేరుస్తాం. రైతన్నల సాగునీటి కష్టాలు తీర్చి వారి జీవన ప్రమాణాలు మెరుగుపరుస్తాం" అని వివరించారు.హంద్రీ-నీవా ఫేజ్-1 కాలువల విస్తరణ పనులు పూర్తయ్యాయి, దీంతో కాలువ సామర్థ్యం 3,850 క్యూసెక్కులకు పెరిగింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా రాయలసీమలోని తాగునీటి, సాగునీటి కష్టాలను తీర్చడానికి 40 టీఎంసీలకు పైగా నీరు అందుబాటులో ఉంది.రాయలసీమలో నీటి సమృద్ధికి ఈ ప్రాజెక్ట్ ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందని అధికారులు అభిప్రాయపడ్డారు.

## ప్లాస్టిక్ దూరం పెడితే.. అనారోగ్యాలను దూరం పెట్టినట్టే




జిష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ మానవ సేవ చేసే అవకాశాలు జీవితంలో అరుదుగా వస్తాయని అన్నారు. రాజ్ భవన్ లో పొన్నం ప్రభాకర్ స్టీల్ బ్యాంకు గురించి చెప్పినప్పుడు చాలా నచ్చిందన్నారు. మహాత్మా గాంధీ చెప్పినట్లు, సంపూర్ణ స్వాతంత్ర్యం - గ్రామ స్వరాజ్యం వచ్చినప్పుడే వస్తుందన్నారు. నేటికి అత్యధిక జనాభా గ్రామీణ ప్రాంతాలలోనే నివసిస్తున్నారని అన్నారు.స్టీల్ బ్యాంకు కార్యక్రమం చిన్న పనే అయిన, అది భవిష్యత్ తరాలకు మంచి చేస్తుందన్నారు.ప్లాస్టిక్ దూరం పెడితే.. అనారోగ్యాలను దూరం పెట్టినట్టే అని రాష్ట్ర రవాణ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హుస్నాబాద్ నియోజక వర్గ పరిధిలోని 270 మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంక్ ల పేరిట 74వేల రైస్ ప్లేట్, గ్లాస్ లను వివిధ రకాల స్టీల్ వస్తువులను అందజేస్తున్నట్లు తెలిపారు. 340 హోటల్ 40 చొప్పున 34 వేల గ్లాస్ అందజేసినట్లు వెల్లడించారు. ప్లాస్టిక్ వాడకం నిషేధించే విధంగా కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. ఆరోగ్య కర జీవన విధానం కోసం ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని మహిళలకు సూచించారు. ప్రజల ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా రాజకీయాలకు అతీతంగా నిర్వహించిన కార్యక్రమానికి గవర్నర్ ను పిలిచినట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వంలో ఏదీ జరిగినా.. హుస్నాబాద్ కు ప్రాతినిధ్యం ఉంటుందన్నారు. మట్టి పాత్రలను ప్రోత్సహించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గవర్నర్ రాజ కుటుంబానికి చెందిన వ్యక్తి.. రాజమహల్ ను ప్రభుత్వానికి స్వచ్ఛందంగా అందించారని తెలిపారు. రాజ్ భవన్ లో ఓ కార్యక్రమం ప్లాస్టిక్ రహితంగా నిర్వహించి మంచి సందేశం ఇచ్చారని గుర్తు చేశారు.

## ఘనంగా అంతర్జాతీయ న్యాయ దినోత్సవ వేడుకలు

– కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న న్యాయవాదులు

– న్యాయమూర్తులకు, న్యాయవాదులకు శుభాకాంక్షలు తెలిపిన తోటి న్యాయవాదులు



**వేములవాడ,జూలై 17 (తెలంగాణ సేన) :** అంతర్జాతీయ న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని వేములవాడ కోర్టు బార్ అసోసియేషన్ హాల్లో గురువారం న్యాయవాదులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ జూలై 17 అంతర్జాతీయ నేర న్యాయ వ్యవస్థను, న్యాయం కోసం పోరాడే వారిని గుర్తుచేస్తుందని, మారణహోమం, యుద్ధ నేరాలు, మానవత్వానికి వ్యతిరేకంగా జరిగే తీవ్రమైన నేరాలకు బాధ్యులైన వారిని శిక్షించాల్సిన అవసరం ఉందని జూలై 17 గుర్తు చేస్తుందని నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కోర్టు ఏజీపీ బొడ్డు ప్రశాంత్ కుమార్, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కటకం జనార్ధన్, సీనియర్ న్యాయవాదులు నేరెళ్ల తిరుమల గౌడ్, గుడిసె సదానందం, పొత్తూరు అనిల్, కుమార్, కోళ్ల శ్రీనివాస్, విద్యాసాగర్ రావు, మాదాసు దేవయ్య, ప్రతాప సంతోష్, పిట్టల మనోహర్, నక్క దివాకర్, నడిగొట్ల హరికృష్ణ, నేదూరి అభిలాష్, భీమా మహేష్ బాబు, కనికరపు శ్రీనివాస్, గుడిపల్లి మహేష్, జనార్ధన్, మహిళ న్యాయవాదులు జక్కుల పద్మ, సరిత, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## తక్కల్లపెల్లి ఆగారావు దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**నర్సంపేట తెలంగాణ సేన** : కాంగ్రెస్ పార్టీ నాయకులు తక్కల్ల పెల్లి రవీందర్ రావు ఎక్స్ ఎంపీపీ %డ% ఎస్ చైర్మన్ పిఎసిఎస్ ఖానాపూర్. డిసిసి స్పోక్స్ పర్సన్ వరంగల్ %డ%, వైస్ ప్రెసిడెంట్ వి ఎస్ ఎస్ వారి తండ్రి తక్కల్లపెల్లి ఆగారావ్ ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులైనారు నేడు వారి స్వగృహం ఖానాపూర్ మండలం అశోక్ నగర్ లో వారి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వీరనేని వెంకటేశ్వరరావు ( లావణ్య వెంకన్న ) ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నర్సంపేట నియోజకవర్గం ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య. ములుగు అసెంబ్లీ సోషల్ మీడియా కో కో ఆర్డినేటర్ & కాంగ్రెస్ పార్టీ ఎన్రోలర్ ఉబ్బని శ్రీహరి.ములకల సాంబయ్య.నర్సిరెడ్డి. డి రతన్ కుమార్ .తదితరులు పాల్గొన్నారు

## నిబంధనల ప్రకారం ఎరువులు,విత్తనాలు విక్రయించాలి

– స్టాక్, సేల్స్ రిజిస్టర్ లను పకడ్బందీగా నిర్వహించాలి

– నకిలీ ఎరువులు,విత్తనాలు అమ్మితే కఠినంగా చర్యలు తీసుకుంటాం

– కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

– చందుర్తి మండలంలోని ఎరువులు విత్తనాల దుకాణాలు, పీఏసీఎస్ లు ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



**చందుర్తి,జూలై 17 (తెలంగాణ సేన) :** నిబంధనల ప్రకారం ఎరువులు, విత్తనాలు విక్రయించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు.చందుర్తి మండలంలోని మరిగడ్డ శ్రీ పవన కుమార ఫెర్టిలైజర్ దుకాణం, చందుర్తి మండల కేంద్రం, సనుగుల గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎరువులు, విత్తనాలు దుకాణాల్లో నిలువలు పరిశీలించి వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రంలోని సేల్స్, స్టాక్ రిజిస్టర్ పరిశీలించి గోదాం ను తనిఖీ చేశారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. నాణ్యమైన విత్తనాలు మాత్రమే రైతులకు అందజేయాలని సూచించారు.కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు ఉంటాయని యజమానులను కలెక్టర్ హెచ్చరించారు.ఈ పర్యటనలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నూతన రాష్ట్ర అధ్యక్షుడికి సన్మానం

– శాలువాతో సన్మానించిన భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ రేగుల రాజ్ కుమార్...





**వేములవాడ,జూలై 17 (తెలంగాణ సేన) :** తెలంగాణ భారతీయ జనతా పార్టీ (బిజెపి) రాష్ట్ర అధ్యక్షునిగా ఇటీవలే నూతనంగా నియామకం అయిన రామ్ చందర్ రావు ను గురువారం రోజున హైదరాబాదులో రాష్ట్ర బిజెపి లీగల్ సెల్ కన్వీనర్, న్యాయవాది రేగుల రాజకుమార్ శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## గజ్వేల్ సిఐగా పదవీ బాధ్యతలు స్వీకరించిన రవికుమార్




గజ్వేల్ పోలీస్ స్టేషన్ నూతన సి ఐ గా పదవీ బాధ్యతలు చేపట్టిన వి. రవికుమార్, గురువారం మర్యాదపూర్వకంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్,ను కలసి పుష్పగుచ్చాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఐ రవి కుమార్ ను అభినందిన సీపీ అనురాధ అనంతరం వారు మాట్లాడుతూ శాంతి భద్రతలకు పెద్దపీట వేయాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలని, గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని తెలిపారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ముందస్తు ప్రణాళికలు తయారు చేసుకోవాలని సూచించారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం విజబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని సూచించారు. పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ హెల్మెట్ వినియోగము, త్రిబుల్ రైడింగ్ తదితర అంశాల గురించి వాహనదారులకు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలందించాలని తెలిపారు.

# మహిళల ఆర్థిక అభివృద్ధితోనే దేశ ప్రగతి సాధ్యం...

.– పారిశ్రామికవేత్తలుగా మహిళలు ఎదగాలి

– రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

– మహిళల పేరు మీదే రేషన్ కార్డు,ఇందిరమ్మ ఇండ్ల జారీ

– ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్



**వేములవాడ,జూలై 17 (తెలంగాణ సేన) :** మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని, మహిళలు ఆర్థిక అభివృద్ధి తోనే దేశ ప్రగతి సాధ్యమని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.. గురువారం వేములవాడ పట్టణంలో డిఆర్డిఏ, సెర్ప్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాలకు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మహిళల సమైక్య సంఘాలకు వడ్డీ లేని రుణాలు, బ్యాంక్ లింకేజి, ఇటీవల మరణించిన మహిళా సంఘ సభ్యుల ప్రమాద బీమా చెక్కులను వారి కుటుంబ సభ్యులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే సంకల్పంతో ముందుకు పోతున్నారని, అందులో భాగంగా రాష్ట్రంలో ఇందిరా మహిళా శక్తి పథకాన్ని ప్రారంభించడం జరిగిందని తద్వారా మహిళలకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేసి వారిని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి సంకల్పించారని అన్నారు.అనాడు ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు మేలు జరిగితే మళ్లీ రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో మహిళా తల్లులకు పెద్దపీట వేయడం జరుగుతుందని తెలిపారు. వైఎస్ పావలా వడ్డీకే రుణాలు మంజూరు చేశారని, ఐకేపీ కేంద్రాలను ప్రారంభం చేసి మహిళలకు ఆర్థిక స్వావలంబన దిశగా ప్రోత్సాహం అందించాలని చెప్పారు. ప్రజా ప్రభుత్వంలో మహిళలకు 20వేల పైచిలుక కోట్లను కేటాయించడం జరిగిందని అన్నారు.గత ప్రభుత్వం మహిళా సంఘంలను ఏ మాత్రం పట్టించుకోలేదని చివరికి మూడు సంవత్సరాల వడ్డీని ఎగ్గొట్టినట్లు,మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్, ఆర్టీసీ సంస్థకు అద్దె బస్సులు, పెట్రోల్ పంప్, ధాన్యం కొనుగోలు, రైస్ మిల్ వంటి అనేక వ్యాపారాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం నూతనంగా అందించే రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లను కూడా మహిళల పేరు మీద మంజూరు చేస్తుందని తెలిపారు. 93 లక్షల పేద కుటుంబాలకు రాష్ట్రంలో సన్న బియ్యం రేషన్ కార్డు ద్వారా సరఫరా చేస్తున్నామని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు.25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రూపాయల జమ చేశామని అన్నారు. రైతు భరోసా క్రింద పెట్టుబడి సహాయం ఎకరానికి 12 వేల రూపాయలకు పెంచి 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయల జమ చేశామని, రైతు బీమా కు 3 వేల కోట్ల అందించామని అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళలకు వారు ఆర్థికంగా ఎదగాలని మైక్రో ఎంటర్ప్రైజేషన్, మహిళా శక్తి స్టిచ్చింగ్ సెంటర్స్, ఈవెంట్ మేనేజ్మెంట్ యూనిట్లో, సోలార్ పవర్ ప్లాంట్, డైరీ యూనిట్స్ వంటి వాటిని ఏర్పాటు చేయడం కోసం బ్యాంకు లింకేజీ వడ్డీ లేని రుణాలను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.వేములవాడ నియోజకవర్గం పరిధిలోని కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో అయ్యప్ప, శ్రీ ఆదర్శ గ్రామ సంఘాలకు సంబంధించి నాలుగు ఎకరాల భూమిలో నాలుగు కోట్లతో సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు.36 లక్షలతో మహిళా సమైక్య సంఘానికి ఆర్టిసి బస్సు కొనుగోలు చేసి అందజేయడం జరిగిందని తెలిపారు. 4350 సంఘాలకు 5 కోట్ల 72 లక్షల వడ్డీ లేని రుణాలను మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు.మహిళా సంఘాల సభ్యురాళ్లకి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన లోన్ బీమా, ప్రమాద బీమా స్కీం వలన ఎంతో మందికి ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు.ప్రమాదవశాత్తు ఎవరైనా సంఘ సభ్యులు చనిపోతే వర్ తీసుకున్న రుణం మాఫీ తో పాటు పదిలక్షల వరకు ఇన్సూరెన్స్ చెల్లించడం జరుగుతుందని వెల్లడించారు.ఇప్పటివరకు వేములవాడ నియోజకవర్గంలో 37 మందికి 40.43 లక్షలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికీ ఆశీర్వాదాలు అందజేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ శేషాద్రి, మార్కెట్ కమిటీ చైర్మన్లు రొండి రాజు, చెలకల తిరుపతి, కచకాయల ఎల్లయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు,అన్ని మండలాల ఏపీఎంలు, మహిళా సమైక్య సంఘ అధ్యక్షురాలు, మహిళా సంఘాల సభ్యులతో పాటు తదితరులు ఉన్నారు.

# రాష్ట్రంలో ఉన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

– మల్యాల రాకేష్ ఏబీవీపీ




**రాజన్న సిరిసిల్ల,జూలై 17 (తెలంగాణ సేన) :** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్మెంట్,స్కాలర్షిప్ లను విడుదల చేయాలని , హాస్టల్ సమస్యలను పరిష్కరించి యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న బోధన బోధనేతర సిబ్బందిని నియమించాలని గురువారం ఏబీవీపీ సిరిసిల్ల ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్యా వ్యవస్థ చిన్నాభిన్నమైందని పాఠశాల విద్య నుంచి మొదలుకొని యూనివర్సిటీ స్థాయి విద్య వరకు అనేక రకాల సమస్యలతో కొట్టుమిట్టాడు తున్నాయని అధికారులు పట్టించుకోకపోవడం లేదని మండిపడ్డారు.ప్రభుత్వ హాస్టల్లో కనీస మౌలిక వసతులు లేని కారణంగా పేద బడుగు బలహీన విద్యార్థులు విద్యకు దూరం కావాల్సిన పరిస్థితి ఏర్పడిందంటే ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యమేనని ఆరోపించారు. పెండింగ్ లో ఉన్న 8వేల కోట్ల ఫీజు రియంబర్స్మెంట్,స్కాలర్షిప్ విడుదల కాని కారణంగా పేద విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ్లాలంటే ఫీజులు చెల్లిస్తేనే సర్టిఫికెట్లు అందజేస్తామని ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలు విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయని, ప్రభుత్వ కళాశాలలో ఫీజులు కడితేనే సర్టిఫికెట్ ఇస్తామని దౌర్భాగ్యమైన పరిస్థితి నేటి తెలంగాణలో ఏర్పడిందని,అదేవిధంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా పుట్టగొడుగుల పుట్టుకొస్తూ పర్మిషన్ రాకముందే పాఠశాలను కళాశాలను ప్రారంభించి విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుండి లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్న విద్యాధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం చాలా బాధాకరమని తెలిపారు.రాష్ట్రంలో విద్యాశాఖకు మంత్రి లేకపోవడం సిగ్గుచేటని విద్యావ్యవస్థ పై రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి అర్థమవుతుందని ఎద్దేవా చేశారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సమస్యలను పరిష్కరించి పేద విద్యార్థులకు ఎస్సీ ఎస్టీ మైనారిటీ విద్యార్థులకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలకు తెరలేపుతామని హెచ్చరించారు.ఈ సందర్భంగా వారు పలు డిమాండ్లు చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాల లో ఉన్న సమస్యలను పరిష్కరించాలి అభివృద్ధి చేయాలి. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ఫీజు రెంబర్స్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి.ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు ఆగడాలని అరికట్టి నియమ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న విద్యాసంస్థలను మూసివేయాలి.యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న బోధన బోధ నేతర సిబ్బందిని నియమించాలి. కొత్త కోర్సులను ప్రవేశపెట్టాలి. రాష్ట్రవ్యాప్తంగా హాస్టల్లో ఉన్న సమస్యలను పరిష్కరించి కాస్మోటిక్ చార్జీలను ఉపయోగించాలి.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల జిల్లా కన్వీనర్ లోపల్లి రాజు రావు, నగర కార్యదర్శి శ్రీనివాస్, నగర సంయుక్త కార్యదర్శి ధనుష్, కార్యకర్త పూజం కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# స్కాలర్షిప్ ప్రభుత్వ బిక్ష కాదు, విద్యార్థుల హక్కు

సికింద్రాబాద్ జిల్లా కన్వీనర్ చెర్క బాలు..

– పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలని కోరుతూ సికింద్రాబాద్ పీజీ కళాశాల ఎదుట ఏబీవీపీ నాయకులు, విద్యార్థుల ధర్నా...



**కంటోన్మెంట్, తెలంగాణ సేన న్యూస్ 17:** రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న రూ. 8300 కోట్ల స్కాలర్షిప్ బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, గురువారం సికింద్రాబాద్ పీజీ కళాశాల గేటు ఎదుట అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో విద్యార్థులు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ జిల్లా కన్వీనర్ చెర్క బాలు మాట్లాడుతూ, "స్కాలర్షిప్ అనేది ప్రభుత్వ బిక్ష కాదని, విద్యార్థుల హక్కు అని అన్నారు. రాష్ట్రంలోని వేలాది మంది పేద, మధ్య తరగతి విద్యార్థులు స్కాలర్షిప్ లు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. నాలుగు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ బకాయిలను ప్రభుత్వం విడుదల చేయకపోవడం తో విద్యార్థులపై తీవ్ర ప్రభావం చూపుతోందని అన్నారు. స్కాలర్షిప్ అందని కారణంగా విద్యార్థులు ట్రాన్స్ఫర్ సర్టిఫికెట్లు (%జ%లు), మెమోలు తీసుకోలేక, వారి పై చదువులకు అడ్డంకులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల్లో చదువుతున్న విద్యార్థుల వద్ద కొన్ని కార్పొరేట్ కళాశాలలు అక్రమంగా ఫీజులు వసూలు చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ పరిస్థితిని అరికట్టాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను పరిష్కమయ్యే విధంగా విద్యాశాఖకు మంత్రి మీ నియమించాలని, పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని అన్నారు. ఈ ధర్నాలో ఎస్ఎఫ్డీ సిటీ కన్వీనర్ పాండురంగ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు శ్వేత, సెక్రటరీలు పవన్, అభి, ఇతర ఏబీవీపీ నాయకులు శ్రీకర్, రామ్, కృష్ణ, అజయ్, భాను, శ్రీరామ్, అలోక్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

–ఇందిరా మహిళా శక్తి సంబరాలలో

ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, జూలై 17** :మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే, ప్రభుత్వ లక్ష్యమని, విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వెల్లడించారు. గురువారం ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా , ఆలేరు పట్టణంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో వై ఎస్. ఎన్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి , ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర రావు కలిసి పాల్గొన్నారు. ఎమ్మెల్యే బీర్ల మాట్లాడుతూ,సంక్షేమ కార్యక్రమం ముందుగా మహిళలతో నే ప్రారంభించి అత్యధిక ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు వివరించారు. ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. కోటి మంది మహిళలు కోటీశ్వరులు చేయడమే ముఖ్యమంత్రి ఆలోచన అని అందుకు ప్రతి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమానికి మహిళలకే అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు, నియోజకవర్గంలో 50 శాతం ఐ. కే. పి సెంటర్ లు కూడా మహిళల కే ఇవ్వడం జరిగిందన్నారు. ఇవన్నీ మహిళలతోనే సాధ్యమన్నారు. మహిళా సంఘాలు బలోపేతం చేయడానికి గతంలో 18 నుంచి 20 సంవత్సరాలు ఉంటే ప్రజా ప్రభుత్వం వచ్చాక ఇప్పుడు 15 నుంచి 62 సంవత్సరాల వరకు సభ్యత్వం ఇస్తున్నామన్నారు. ఏమైనా ప్రమాదం జరిగితే 10 లక్షలు మహిళలకు ప్రమాద బీమా కింద ఇవ్వడం జరుగుతుంది అన్నారు . ఎవరైనా చనిపోతే బ్యాంకులో రుణం ఉన్న ప్రభుత్వమే కట్టి మహిళలకు పెద్ద పీట వేయడానికి ప్రభుత్వం మహిళలను ముందుకు తీసుకెళు_న్నారన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు కూడా మహిళల పేరు మీదనే ఇచ్చామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు అతి పేద రికం తో ఉంటే మహిళా సంఘాల ద్వారా లోన్ లు ఇచ్చే గొప్ప కార్యక్రమాన్ని కలెక్టర్ ఆధ్వర్యంలో ముందుకు తీసుకెళ్తున్నారు. బేస్మెంట్ లెవెల్ పూర్తయిన వెంటనే లక్ష రూపాయలు ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని, తదుపరి పిల్లర్ లెవెల్,స్లాబ్ లెవెల్ పూర్తయిన తర్వాత డబ్బులు జమ అవుతున్నాయని అన్నారు. ఇల్లు త్వరగా పూర్తి చేసుకున్న వారికి గృహప్రవేశానికి నూతన వస్త్రాలు పెట్టి గొర్రె పొట్టేలు ఇస్తున్నానని అందుకు లబ్ధిదారులు త్వరగా ఇల్లు పూర్తి చేసుకోవాలన్నారు. ఇంట్లో మహిళ ఆర్థికంగా పెరిగితే కుటుంబం అంతా సంతోషంగా ఉంటారన్నారు. ప్రభుత్వం ప్రతి పేద వారు కడుపు నిండా తినాలనే లక్ష్యంతో కొత్త రేషన్ కార్డులు కూడా ఇచ్చామన్నారు. ఎమ్మెల్సీ నెల్లకంటి సత్యం మాట్లాడుతూ... ప్రభుత్వం వచ్చాక మహిళల కోసం అనేక పథకాలు ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు.కోటి మంది మహిళలు కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకున్నదని,సమగ్ర అభివృద్ధి జరగాలంటే ముందుగా మహిళా అభివృద్ధి జరగాలని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వెళ్తూ ఆర్థికంగా ఎదగాలన్నారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ... ఇందిరా మహిళా శక్తి సంబరాలు ఇంత ఘనంగా నిర్వహించుకుంటున్నామంటే మహిళలకే ప్రభుత్వం అన్ని రంగాలలో అధిక ప్రాధాన్యమిస్తుందని తదనగుణంగా మహిళలు ఆర్థికంగా బలోపేతం అవుతారన్నారు. ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి సంక్షేమ పథకంలో మహిళలను భాగస్వామ్యం చేస్తుందన్నారు.అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మహిళలు కాంట్రాక్టర్ గా మారి నిర్మాణాలు చేపట్టారన్నారు. పలు అభివృద్ధికి, సంక్షేమ కార్యక్రమాలకు ఇందిరా మహిళాశక్తి క్యాంటీన్, పెట్రోల్ బంకులు, అద్దె బస్సులు, స్కూల్ యూనిఫామ్ స్టిచ్చింగ్, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ వంటి సంక్షేమ పథకాలు మహిళలకు ఇవ్వడం నిదర్శనం అని అన్నారు. మహిళ సంఘాల కి లోన్ భీమా, ప్రమాద బీమా సౌకర్యం ప్రభుత్వం కల్పించిందన్నారు. అనంతరం స్వయం సహాయక సంఘాల సభ్యులకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, సెర్ప్ ఆధ్వర్యంలో చెక్కుల పంపిణీ చేసిన వివరాలు

మహిళ సంఘ సభ్యులకు వడ్డీ లేని రుణాలు రూ .1,44,20,489/- చెక్కును స్వయం సహాయక సంఘ సభ్యురాల నామిని (కటికల కిష్టయ్య ) కు ప్రమాద బీమా. రూ: 10,00,000లక్షల చెక్కును , ఆలేరు నియోజకవర్గం మహిళా సభ్యులకు బ్యాంకు రుణాలు, రూ 51,77,26,000 చెక్కును, మహిళా సంఘ సభ్యులకు లోన్ బీమా క్లెయిమ్స్, రూ.11,53,008 గల చెక్కులను అందజేశారు.కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఐలయ్యకు ఆహ్వాన పత్రిక అందజేత



**తెలంగాణసేన :** యాదగిరి గుట్ట భువనగిరి జిల్లా కాచారం శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం ఆశ్రమ నిర్వాహకులు వాసవి మాత ఉపాసకులు, ఐ వి ఎఫ్ రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్ డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను మర్యాద పూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో ఈ నెల 29 న నిర్వహించే నాగుల పంచమి వేడుకలు,ఆలయంలో నిర్వహించే ప్రత్యేక పూజల్లో పాల్గొన వలసిందిగా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగిందని అన్నారు వారితో పాటు ఆర్యవైశ్య నాయకులు శివ నాగేందర్, ఆర్యవైశ్యులు తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY

శుక్రవారం 18 - 07 - 2025

# ఉపాధి హామీ చట్టం కు తూట్లు

- ప్రజా పంపిణీ వ్యవస్థలో 14 రకాల వస్తువులు
-- ధరలకు అనుగుణంగా రోజు కూలి రూ. 800
- గుర్తించిన మిగులు భూములను పేదలకు
-ఈనెల 23 24 బీబీనగర్ లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సమావేశాలను జయప్రదం చేయాలి
-- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్ రాములు




**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్, జూలై 17.:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కొత్త జీవోలు తెచ్చి, ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడుస్తున్నారని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్ రాములు విమర్శించారు. గురువారం బీబీనగర్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ఈనెల 23 24 తేదీలలో స్థానికంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సమావేశాలను, జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సందర్భంగా మాట్లాడుతూ, ఎన్నో పోరాటాల ఫలితంగా వచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ,మోడీ ప్రభుత్వం పటిష్టంగా అమలు చేయకుండా ,ఎత్తి వేయడానికి కుట్రలు చేస్తున్నారు అని ధ్వజమెత్తారు. చట్టం ప్రకారం పని చేసిన కూలీలకు , ఎటువంటి ఆంక్షలు లేకుండా ప్రతి వారం డబ్బులు ఇవ్వాల్సింది పోయి ,నిధులు తగ్గించడం దుర్మార్గం అన్నారు.నేటి పత్రికలలో ప్రధాన వార్తగా పథకంలో పని చేస్తున్న కూలీలను రోజులో రెండు సార్లు ఫోటోలు తీసి ఆన్ లైన్ లో పంపితే కూలీలకు డబ్బులు ఇస్తామని చెప్పడం చాలా దారుణం అన్నారు. పనిచేసే ప్రదేశాలలో సిగ్నల్ రాక ఇబ్బందులు ఉంటే , కూలీల పరిస్థితి ఏమిటి అని ప్రశ్నించారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఆహార భద్రత చట్టం,ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్ట పరిచి ,రేషన్ షాపుల ద్వారా 14 రకాల వస్తువులను అందించాలని సూచించారు. రాష్ట్రంలో 71 కేంద్రాలలో ఇల్లు లేని పేదలు గుడిసెలు వేసుకొని ,లక్షల మందికి పైగా జీవనం సాగిస్తున్నారు అని, వారందరికీ ఇంటి స్థలాలు పట్టాలు ఇచ్చి ,ఇందిరమ్మ ఇండ్లు మంజూరు తో నిర్మించాలి అని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ,వ్యవసాయ కూలీలకు కనీస వేతన చట్టాన్ని అమలు చేసి ,రోజుకు రూ.800 కు పైగా ఇవ్వాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం గుర్తించిన మిగులు భూములు, లక్షకు పైగా ఎకరాలుఉన్నాయని ,వాటన్నింటినీ భూమి లేని పేదలకు పంపిణీ చేయాలని అన్నారు. బీబీనగర్ లో నిర్వహించనున్న రాష్ట్ర కమిటీ సమావేశాలలో ఉపాధి హామీ, ఇండ్ల స్థలాలు, ప్రభుత్వ మిగులు భూములు, ప్రజా పంపిణీ వ్యవస్థ గురించి చర్చించి ఉద్యమాలను రూపొందిస్తామని తెలిపారు. సమావేశాలకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రాష్ట్ర కమిటీ సభ్యులతోపాటు, అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్ పాల్గొన నున్నట్లు వివరించారు. సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ, తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గాడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# రూ.26 వేలు కార్మికుడి కనీస వేతనం అమలు చేయాలి

- పెరిగిన పని భారానికి అనుగుణంగా కార్మికుల సంఖ్య పెంపు
- షిఫ్ట్ విధానం అమలు
-బకాయిలను విడుదల చేయాలని
-పండగ జాతీయ సెలవులను అమలు చేయాలి
- తె. మె. కాం.వ. యూ. రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి




**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్ ,జూలై 17. :** నూతన టెండర్లను పిలిచిన సందర్భంలో కార్మికుడి కనీస వేతనం రూ.26 వేలు ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ,తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ,రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.గురువారం జిల్లా కేంద్ర ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ గార్డ్ లు,పేషంట్ కేర్ కార్మికుల, ఏఐటీయూసీ అనుబంధ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ,జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ, నేటి కాల పరిస్థితులను బట్టి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా, కార్మికుల వేతనాలు పెంచాలని కోరారు. చాలీచాలని వేత్తనాల తో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు .ఐదు సంవత్సరాలకు ఒకసారి మార్చాల్సిన కనీస వేతన చట్టం ,పది సంవత్సరాల పైబడుతున్న తెలంగాణ రాష్ట్రంలో మార్చక పోవడం పట్ల కార్మికుల కనీస వేతనాలను నోచుకోలేక పోతున్నారన్నారు అని తెలిపారు .తక్షణమే కనీస వేతన చట్టం సవరించి హాస్పిటల్ కార్మికులకు జీతాలు పెంచాలని విజ్ఞప్తి చేశారు.జిల్లాలో ప్రస్తుతం ఉన్న శానిటేషన్ టెండర్ కాలపరిమితి ఆగస్టు నెలలో ముగియనుండడంతోరూ. 26 వేల వేత్తనం ఇచ్చే విధంగా కొత్త టెండర్లలో పొంద పరచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాకు మెడికల్ కళాశాల వచ్చినందున అందుకు అనుగుణంగా కార్మికుల సంఖ్య పెంచక పోవడంతో, అధిక భారం పడుతుందని ఆరోపించారు. వెంటనే షిఫ్ట్ విధానాలను అమలుచేసి, పెండింగ్ లో ఉన్న బకాయిలను విడుదల చేయాలని అన్నారు.పండుగ జాతీయ సెలవులు అమలు చేయాలని తక్షణం ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి ఇమ్రాన్, మెడికల్ కాంటాక్ట్ కార్మికులు గుండు వాణి, మేడబోయిన లక్ష్మమ్మ, జెర్రిపోతుల కమలమ్మ, నీలం నరసింహ, బట్టుపల్లి లావణ్య, బట్టు కృష్ణవేణి, భారతమ్మ, నాగరాణి, శారద, విజయలక్ష్మి, పద్మ, పాల్గొన్నారు.

## పార్థీవ దేహాలకు పూల మాల వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**నర్సంపేట తెలంగాణ సేన :** నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డులకు చెంధిన 10వ వార్డు కుక్కల మల్లయ్య ,15వ వార్డు %ాఎఱ% ఉద్యోగి ఆకుల కుమార్,18వ వార్డు సుంకరి సాంబయ్య ఆకాల మరణం చెందారు వారి మృతదేహాలపై పూలమాల వేసి నివాళ్ళు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్షించిన నర్సంపేట పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్ ఓ బి సి వరంగల్ జిల్లా అధ్యక్షులు ఒర్సు తిరుపతి మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకూబ్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబ రెడ్డి మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రవి, పంబి వంశీకృష్ణ, ,ప్రధానకార్యదర్శి బైరి మురళి, ఉపాధ్యక్షులు దేవుండ్ల రాంబాబు మాజీ వార్డు మెంబర్ గాజుల రమేష్ గండి గిరి పేరం బాబురావు కార్యదర్శులు మోటం రవి,గిరగాని రమేష్ ,నాడెం నగేష్, డిష్ బాబా, రామగోని శ్రీనివాస్, దూడెల సాంబయ్య, కొప్పు అశోక్, అప్పల శ్రీకాంత్, మేడం కుమార్ నర్సంపేట పట్టణ సోషల్ మీడియా ఇంచార్జి వరంగంటి విక్రమ్ సాయి తధితరులు పాల్గొన్నారు.

## అతివేగంతో ట్రాక్టర్ డ్రైవర్ మృతి

**ముధోల్:17 జూలై(తెలంగాణ సేన న్యూస్) :** మండలంలోని రాంటెక్ గ్రామ శివారులో అతివేగంతో నడప డంతో ట్రాక్టర్ డ్రైవర్ మృతి చెందినట్లు ఎస్సై బిట్ల పెర్సిస్ తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం రాంటెక్ గ్రామానికి చెందిన సాయినాథ్(31) టీఎస్ 18జే 0996 ట్రాక్టర్ డ్రైవర్ గా పని చేసేవాడు. గురువారం అతివే గం, జాగ్రత్తగా ట్రాక్టర్ ను నడ పడం తో రాంటెక్ గ్రామ శివారు లో బోల్తా పడింది. డ్రైవర్ ట్రాక్ట ర్ టైర్ కింద పడడంతో గమనిం చిన స్థానికులు భైంసా ఏరియా ఆసుపత్రికి తరలించగా అప్ప టికే మృతి చెందినట్లు వైద్యు లు తెలిపారు. మృతుని భార్య సుష్మిత ఇచ్చిన ఫిర్యాదు మేర కు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీ సులు పేర్కొన్నారు. మృతునికి భార్యతోపాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు

## జంతు శాస్త్రంలో మండల వాసికి డాక్టరేట్



**ముధోల్:17జూలై(తెలంగాణ సేన న్యూస్) :** మండలంలోని వడ్తల్ గ్రామా నికి చెందిన బాబన్న కు జంతు శాస్త్రంలో డాక్టరేట్ పొందారు. వివరాల్లోకేళ్తే నిర్మల్ జిల్లా ముధోల్ మండలంలోని వడ్తల్ గ్రామానికి చెందిన పాపన్న పటేల్-కళావతి దంపతుల మూడో కుమారుడు బాబన్న ఉస్మానియా విశ్వవిద్యాల యంలో ఆచార్య కర్నాటి ప్రతాప్ రెడ్డి పరిరక్షణలో "న్యూరో ప్రొటెక్టివ్ ఎఫెక్ట్స్ ఆఫ్ పిథెసెలోబియం డల్స్ సీడ్ ఎక్స్ట్రాక్ట్ ఆన్ సోడియం ఫ్లోరైడ్ ఇండియూస్డ్ న్యూరో డిజనరేషన్ ఇన్ విస్టార్ రాట్స్ లో ఆయన పరిశోధన పత్రాలు జాతీయ అంతర్జాతీయ పత్రికలో ప్రచురించ పడ్డాయి. దీంతో ఆయనకు డాక్టర్ రావడం పట్ల తోటి పరిశోధక విద్యార్థులు, కుటుంబ సభ్యులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## ఉపాధి హామీ ఉద్యోగులకు పే స్కేల్

– ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం అమలు పరచాలి



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్ ,జూలై 17 :** ఉపాధి హామీ ఉద్యోగులకు పే స్కేల్ అమలు పరచాలని , ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు వినతిపత్రం సమర్పించారు. గురువారం జిల్లా జేఏసీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ని కలిశారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ ఉద్యోగులకు గత నాలుగు నెలలుగా వేతనాలు చెల్లించ నందున దృష్టికి తీసుకువచ్చారు. గత 20 సంవత్సరాలగా ఉపాధి హామీ పథకంలో కాంట్రాక్ట్ పద్ధతిని పనిచేస్తున్నాం అన్నారు. ఎన్నికల ముందు మ్యానిఫెస్టోలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం చేర్చిన విషయం గుర్తు చేశారు. రోజురోజుకి ఆలస్యం చేస్తూ, ఉద్యోగులకు భద్రత కల్పించడం లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు.కార్యక్రమంలో అధ్యక్షులు కొండమడుగు రమేష్, ప్రధానకార్యదర్శి నాగరాజు, కోశాధికారి రామచంద్రయ్య చారి, పి ఓ ఇనాయత అలీ, చంద్రశేఖర్ , చంద్రమోహన్ , శ్రీనివాస్ , ఎండి హిదయత్ . సిబ్బంది పాల్గొన్నారు.

## పుస్తకం జ్ఞాన సముపార్జనకు సాధనం

రూమికి కహానియా పుస్తకావిష్కరణ లో డిఇఓ కే సత్యనారాయణ



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, జూలై 17 :** పుస్తకం జ్ఞాన సమకార్జనకు సాధనం అని ,""రూమికి కహానియా""' హిందీ పుస్తక ఆవిష్కరణలో జిల్లా విద్యాశాఖ అధికారి కె సత్యనారాయణ అన్నారు. గురువారం స్థానిక గంజ్ హై స్కూల్ హిందీ ఉపాధ్యాయులు డాక్టర్ అబ్దుల్ గని బహుభాషా రచయిత రాసిన "రూమికి కహానియా 'హిందీ పుస్తకానికి ఆర్థిక సహకారం అందించిన ఆలేరు బాలికల జెడ్ పి హెచ్ ఎస్ హిందీ ఉపాధ్యాయులు కే. ఉష రాణి , జెడ్ పి హెచ్ ఎస్ కొల్లూరు భూషపాక రాములు ఆర్థిక సాయంతో ముద్రించ బడినట్లు వివరించారు. పుస్తకాన్ని జిల్లాలోని అన్ని పాఠశాలలో 6 నుంచి 10 వ తరగతి విద్యార్థులకు ఎంతగానో ఉపయోగ పడనుంది అన్నారు. రచయిత మునుముందు ఇలాంటి పుస్తకాలు ఎన్నో రాయాలని ఇతర రచయితలకు ప్రేమాదాయకంగా ఉండాలని కోరారు. సందర్భంగా ఉషారాణి రాములు దంపతులకు ప్రత్యేక అభినందించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అడిషనల్ డైరెక్టర్ ప్రశాంత్ రెడ్డి, డి సి ఈ బి సెక్రటరీ బి పాండు నాయక్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రంగరాజన్, సత్యనారాయణరెడ్డి ,రాజాపేట ఎంఈఓ చందా రమేష్, హిందీ ఫోరం అధ్యక్షులు మైలారం సత్తయ్య, జిల్లా డిఆర్పి సభ్యులు బి నర్సిరెడ్డి, ఎండి అలీ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ముధోల్ డిగ్రీ కళా శాలలో ఖాళీపోస్టులను భర్తీ చేయండి



**ముధోల్ :జూలై 17:తెలంగాణ సేన న్యూస్. :** నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో టీచింగ్, నాన్ టీచింగ్ ,పోస్టులను భర్తీ చేయాలని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ వి.బాలకృష్ణారెడ్డి ని కోరారు. ముధోల్ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులతో కలిసి ఆయన చైర్మన్ కు హైదరాబాద్ లో గురువారం వినతి పత్రాన్ని అందించారు. కళాశాలలోప్రారంభమైన సందర్భంగా విద్యార్థుల సంఖ్య పెరిగిందని, దానికి అనుగుణంగా లెక్చరర్, నాన్ టీచింగ్ ఉద్యోగాలను నియమించాలని ఎమ్మెల్యే కోరారు. దీనికి చైర్మన్ సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే ఒక్క ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే వెంట గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పెద్దోల్ల విఠల్, మున్నూరు కాపు సంఘం తాలూకా అధ్యక్షులు రోళ్ల రమేష్, మాజీ సర్పంచ్ అనిల్, నాయకులు ధర్మ పురి సుదర్శన్, తాటివార్ రమేష్, సాంప్లీ రమేష్, పండిత్ రావ్ , మోహన్ యాదవ్, జీవన్, దశరథ్ , నగేష్,తదితరులున్నారు.

## నవతెలంగాణ బుక్ హౌస్ సందర్శించిన రూరల్ ఎస్ఐ అనిల్ కుమార్

-మాజీ మున్సిపల్ చైర్మన్ పెంట నరసింహా



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, జూలై 17 :** జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన నవతెలంగాణ బుక్ హౌస్ ను రూరల్ ఎస్సై అనిల్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ పెంట నరసింహ లు వేర్వేరుగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నవతెలంగాణ బుక్ హౌస్ ఆధ్వర్యంలో పుస్తకం ప్రదర్శన ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఇలాంటి పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేయడం గొప్ప విషయం అన్నారు. ఆయనతో పాటు యువజన కాంగ్రెస్ బృందం సభ్యులు సందర్శించి పుస్తకాలు కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు కొత్త రాజశేఖర్ రెడ్డి, గంగాదేవి బాలరాజ్, సాల్వేరు ఉపేందర్ దయ్యాల శ్రీశైలం, సరగడ కరణ్, మూలయం సింగ్ యూత్ బ్రీ గ్రేడ్ అధ్యక్షులు మేకల బాలు యాదవ్, సామాజిక నాయకులు రాసాల దయాకర్, నవతెలంగాణ బుక్ హౌస్ రాష్ట్ర జనరల్ మేనేజర్ వాసు, నవతెలంగాణ జిల్లా రిపోర్టర్ పాక జహంగీర్, ఉస్మాన్ షరీఫ్, ఉమ్మడి నల్గొండ జిల్లా బుక్ హౌస్ ఇంచార్జ్ రఘువరన్ లు పాల్గొన్నారు.

## ఎంపీడీవోకు ఉపాధి సిబ్బంది వినతి



**ముధోల్:17జూలై(తెలంగాణ సేన న్యూస్) :** మండల కేంద్రమైన ముధోల్ లోని మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీడీవో శివకుమార్ కు ఉపాధి హామీ సిబ్బంది గురువారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ లో పనిచేస్తున్న సిబ్బందికి గత నాలుగు నెలల నుండి వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో వేతనాలు రాక కుటుంబ పోషణ భారంగా ఉందని వినతి పత్రంలో పేర్కొన్నారు. అధికారులు స్పందించి నిలిచిపోయిన వేతనాలను ఇప్పించాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఏపీవో శిరీష,టీఏ లు దేవదాస్ భాస్కర్ శ్రీలక్ష్మి యోగేష్, ఎఫ్ ఏ లు రాజేశ్వర్, సృజన లక్ష్మణ్ భూమేష్ బాలాజీ దేవన్న తోపాటు తదితరులున్నారు.

## ప్రైవేట్ పాఠశాల బస్సుల పై చర్యలు

సామర్థ్యానికి మించిన విద్యార్థులతో ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పల శాంతి కుమార్



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, జూలై 17 :** సామర్థ్యానికి మించి విద్యార్థులను తీసుక వెళుతున్న, ప్రైవేటు పాఠశాలల బస్సులపై చర్యలు తీసుకోవాలని ,ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పల శాంతి కుమార్ కోరారు. గురువారం ఆర్ టీ ఓ కు వినతి పత్రం సమర్పించారు. కాలం చెల్లిన బస్సులను సీజ్ చేయాలని తెలిపారు. జిల్లాలో పలు మండలాలలో ఉన్న ప్రైవేటు పాఠశాలల బస్సుల నిర్వహణ తీరును ఆకస్మికంగా పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు మచ్చ సందీప్ ,వినయ్, చిప్పల పల్లి వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నించి పనులు సాధించిన ఎంపి



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, జూలై 17. :** దశాబ్ద కాలంగా ఘట్కేసర్-యాదాద్రి ఎంఎంటిఎస్ పనులు పెండింగ్ పై ప్రశ్నించి పనులు సాధించిన ఘనత ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ది అని పట్టణ కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. గురువారం పట్టణములోని ప్రిన్స్ చౌరస్తా వద్ద సీఎం ఎంపీ ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. సమస్యను పార్లమెంట్ లో జీరో అవర్ లో ప్రస్తావించి మొత్తం రూ.412 కోట్ల కేంద్ర ప్రభుత్వమే భరించే విధంగా ఒప్పించి ఘనతగా అభివర్ణించారు.2025-2026 ఆర్థిక సంవత్సరానికి రూ.100 కోట్లు మంజూరు చేపించిన సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేస్ చిస్తి, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, హాతర్, బీసుకుంట్ల సత్యనారాయణ, పిట్టల బాలరాజ్, పడిగెల ప్రదీప్, కృష్ణ యాదవ్, తాడూరి నరసింహ, కాంగ్రెస్ పార్టీ వివిధ శ్రేణులు ,యువజన కాంగ్రెస్ ఎన్ఎస్ యు ఐ తదితరుల నాయకులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలలో వంద శాతం గెలుపు తో సత్తా చాటాలి

యువజన కాంగ్రెస్ సైనికులలా పనిచేయాలి
మతతత్వ బిజెపి ప్రభుత్వ వైఫల్యాలను ప్రచారం
పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికి తగిన గుర్తింపు
రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు బద్దం వాసుదేవ రెడ్డి




**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్ ,జూలై 17 :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో వంద శాతం గెలుపు సాధించి ,సత్తా చాటాలి అని ,యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు బద్దం వాసుదేవ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని సితార ఫంక్షన్ హాలులో, నియోజకవర్గ స్థాయి యువజన కాంగ్రెస్ సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మంగా ప్రవీణ్, జిల్లా పార్టీ ఇంచార్జ్ చంద్రిక, యశ్వంత్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సందర్భంగా వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ, యువజన కాంగ్రెస్ కార్యకర్తలకు పార్టీ క్యాడర్ పూర్తిగా అండగా ఉంటుందని, సైనికుల్లా గా ముందుండి పని చేయాలని కోరారు. యువజన శ్రేణులు జై బాబు ,జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం చేపట్టాలని సూచించారు. మహిళా సదస్సులు నిర్వహించాలని, ముఖ్యంగా, తెల్లటి టీ షర్టు ప్రచారంలో ధరించాలని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల విస్తృతంగా ప్రచార చేయాలని, కేంద్ర మతతత్వ బిజెపి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. బూత్ స్థాయి నుంచి యువజన కాంగ్రెస్ నాయకులు పార్టీ కోసం కష్టపడి పని చేయాలని అన్నారు. పనిచేసే వారికి తగిన గుర్తింపు అవకాశాలను బట్టి ప్రాధాన్యత ఉంటుందని, క్రమశిక్షణకు అధిక ప్రాముఖ్యత ఇస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలిమినేటి సురేష్, పుట్ట గిరీష్,గూడూరు నిఖిల్ రెడ్డి, ఆలేరు అసెంబ్లీ అధ్యక్షుల మంగా కిరణ్, జిల్లా ఉప అధ్యక్షులు బత్తిని వరుణ్ గౌడ్ , జిల్లా ప్రధాన కార్యదర్శులు ఏడుమేకల మహేష్ ,దయ్యాల శ్రీశైలం, మాచర్ల వినయ్,బూరన్,అసెంబ్లీ ఉప అధ్యక్షులు చేకూరి బాలకృష్ణ, లకావత్ సురేష్,వోరిచర్ల బాలు,సందీప్,ప్రధాన కార్యదర్శులు కొంతం నవీన్,పుట్ట శివ ఉడుత కార్తీక్,రుద్ర చందు,గణేష్ రెడ్డి బత్తిని నగేష్,బుగ్గ ఉదయ్,మండల అధ్యక్షులు కనుకుంట్ల కొండల్, కొలను నిఖిల్ రెడ్డి, మైసోళ్ల ప్రవీణ్,గ్యార సందీప్ తదితరులు పాల్గొన్నారు,

## జిల్లా ప్రోగ్రామ్ అధికారికి సన్మానం



**ముధోల్:17జూలై(తెలంగాణ సేన న్యూస్) :** నిర్మల్ జిల్లా కేంద్రంలో గురువా రం జిల్లా ప్రోగ్రామ్ అధికారి గా బాధ్యతలను చేపట్టిన డాక్టర్ ఆశిష్ రెడ్డిని ముధోల్ ప్రభుత్వ ఆసుపత్రి ల్యాబ్ టెక్నీషియన్ గణేష్,అంబులెన్స్ డ్రైవర్ సుభాష్ లు ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. గత నాలుగు సంవత్సరాల క్రితం కరోనా మహమ్మారి సమయం లో భైంసా డిప్యూటీ డీఎంహెచ్ వో గా ప్రజలకు ఎనలేని సేవల ను అందించారని గుర్తుకు చే శారు. జిల్లా ప్రోగ్రామ్ అధికారిగా డాక్టర్ ఆశిష్ రెడ్డి రావడం ఎంతో సంతోషకరమైన విషయమని అన్నారు. జిల్లా కేంద్రంలో అందుబాటులో ఉంటూ ప్రజలకు మరిన్ని వైద్య సేవలను అందించాలని ఆకాంక్షించారు

## ట్రాన్స్ ఫార్మర్ ను పరిశీలించిన గ్రామస్తులు

సంబంధిత అధికారులు దృష్టి పెట్టాలి



**ముధోల్:17జూలై(తెలంగాణ** సేన న్యూస్): మండలంలోని అష్ట గోదావరి ఒడ్డున గత రెండు రోజుల క్రి తం ట్రాన్స్ ఫార్మర్ లో ఉన్న కాపర్ ను గుర్తు తెలియని దుండ గులు చోరీ చేశారు. దీంతో బు ధవారం మాజీ ఎంపీటీసీ, వీడీ సి చైర్మన్ సురుగుల పోశెట్టి, రా వుల శ్రీనివాస్ సంఘటన స్థలా నికి చేరుకొని ట్రాన్స్ ఫార్మర్ ను పరిశీలించారు. దొంగలు కరెం టు తీగలను తొలగించి ట్రాన్స్ ఫార్మర్ లో ఉన్న ఆయిల్ తీసి వేసి కాపర్ ను దొంగలించార న్నారు.సుమారు ప్రభుత్వా ని కి15 లక్షల వరకు నష్టం జరిగిం దని పేర్కొన్నారు. గతంలో కాం గ్రెస్ ప్రభుత్వ హయాంలో ఐదు కోట్లతో ఎత్తిపోతల పథకం ప్రా రంభించడం జరిగిందన్నారు. ఎత్తిపోతల పథకానికి అప్ప ట్లోపనిచేసిన ఏజెన్సీ రెండు మూడు రోజులు లీకేజీలు మ రమ్మత్తులు ఉన్న ఇరిగేషన్ అ ధికారులు ఆధీనంలో తీసు కుందన్నారు. ప్రస్తుత కాంట్రాక్ట ర్ ఐదు సంవత్సరాల నుంచి పనులు చేస్తూనే ఉన్నారని ఇ ప్పటివరకు మరమత్తుల పను లు చివరి దశకు చేరలేదన్నా రు. ట్రాన్స్ ఫార్మర్ చోరీకి గురై న విషయాన్ని తెలుసుకున్న ఏఈ, డిఈ వచ్చి తూతుగా పరిశీలించారని, కానీ ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. అధికారులు స్పందించి చోరికి గురైన ట్రాన్స్ ఫార్మర్ పైన పోలీ స్ స్టేషన్ లో దరఖాస్తు ఇవ్వాల ని విడిసి సభ్యులు,గ్రామస్తులు కోరుతున్నారు. ఈ కార్యక్రమం లో బొంగు సాయిలు, కనకాపు రం అనిల్, గంగాధర్, అంజి, శ్రీకాంత్, కనకాపురం లింగం, విడిసి సభ్యులు లక్ష్మారెడ్డి, మో హన్ తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
శుక్రవారం 18 - 07 - 2025

# విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలి

## ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో రైతు బజార్ చౌరస్తాలో ధర్నా

## సమస్య పరిష్కరించకపోతే ఆమరణ నిరాహార దీక్ష

## జిల్లా కన్వీనర్ శాంతి కుమార్



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, జూలై 17 :** ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ,ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ శాంతి కుమార్ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని రైతు బజార్ చౌరస్తాలో ధర్నా చేపట్టారు. సుమారు 30 నిమిషాలకు పైగా ట్రాఫిక్ స్తంభించింది. తెలంగాణలో బిసి,ఎస్సి,ఎస్టి రైట్స్ ,రాజ్యాధికార సాధన జెఏసి రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ విశారదన్ మహారాజ్ ఆదేశాల మేరకు విద్యార్థులు బడిబాట పట్టాలంటే ఆర్టీసీ ఉచిత బస్సులు నడిపించాలి అన్నారు. ఈ సందర్భంగా శాంతికుమార్ మాట్లాడుతూ ,రాష్ట్రంలో సుమారు 26 వేలకు పైగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో దాదాపు 22 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారని, వీరిలో 90 శాతం మంది విద్యార్థులు పాఠశాలకు దూరంగా నివాసం ఉంటున్నారన్నారు అని ప్రతీ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న 30 మంది విద్యార్థులకు ఒక బస్సు చొప్పున ఏర్పాటు చేయాలని కోరారు. తద్వారా సమయం, శక్తి వృధా కాకుండా చదువుపై మరింత శ్రద్ధ పెట్టడం వల్ల ప్రభుత్వం ఆశించిన ఫలితాలు సాధించవచ్చు అన్నారు. ఈ విషయంపై కలెక్టర్ లకు ఎంఆర్ పలుమార్లు వినతులు సమర్పించిన పట్టించుకోక పోవడంతో ధర్నా నిర్వహించినట్లు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణం చర్యలు చేపట్టాలని లేనట్టయి తే ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ నాయకులు నల్ల నరేందర్ మహారాజ్, బిసి,ఎస్సి,ఎస్టి రైట్స్ ,రాజ్యాధికార సాధన జెఏసి నాయకులు, ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు అశోక్ యాదవ్, లింగస్వామి, వెంకటేశ్, శ్రీకాంత్, అశోక్, నరేందర్, నరేష్, సంజీవ, నగేష్, ఉపేందర్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు

## – ఏ ఏం సీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్



**తెలంగాణసేన :** గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని 6 వ వార్డులో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి గురువారం శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఏఎంసి వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులు మొనగారి రాజు, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్ మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేస్తామని హామీ ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి ఆదేశాల మేరకు ఇండ్ల నిర్మాణంపై దృష్టి పెట్టడం జరిగిందని, ప్రభుత్వ పథకాలను పేదల దరికి చేర్చడమే లక్ష్యమని స్పష్టం చేశారు.

# ఆలేరు ఏఎంసీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి కి ఆహ్వాన పత్రిక అందజేత



**తెలంగాణ సేన :** యాదగిరి గుట్ట భువనగిరి జిల్లా కాచారం శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం ఆశ్రమ నిర్వాహకులు వాసవి మాత ఉపాసకులు, ఐ వి ఎఫ్ రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్ డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో ఈ నెల 29 న నిర్వహించే శ్రీ లక్ష్మీ నారాయణ కళ్యాణం, నాగుల పంచమి వేడుకలు,ఆలయంలో నిర్వహించే ప్రత్యేక పూజల్లో పాల్గొన వలసిందిగా ఆలేరు ఏఎంసీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి కి ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగిందని అన్నారు

# బదిలీల తర్వాతే ప్రమోషన్లు ఇవ్వాలి.

## టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల సాంబయ్య .



**కొత్తగూడ తెలంగాణ సేన :** తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కొత్తగూడ మండల శాఖ సబ్ కమిటీ సమావేశం మండల శాఖ అధ్యక్షులు తీగల రమేష్ అధ్యక్షతన స్థానిక ప్రాథమికోన్నత పాఠశాల కొత్తగూడ యందు జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాహాజరైన టి పి టి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల సాంబయ్య మాట్లాడుతూ ప్రభుత్వం తలపెట్టిన ప్రమోషన్ ప్రక్రియ మొదట బదిలీలు నిర్వహించిన తర్వాతనే కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.ఆర్భాటంగా ఉత్తర్వులిచ్చి రాష్ట్రంలో 12జిల్లాలలో పూర్వప్రాథమిక పాఠశాలలను ప్రారంభించారని కాని ఇప్పటివరకు ఏలాంటి మార్గదర్శకాలను విడుదల చేయక పోవడం దురద్రుష్టకరమని తెలిపారు.%ూ=జ%గడువు ముగిసి రెండు సంవత్సరాలు కావస్తున్న %ూ=జ%ప్రకటించకుండా ఉద్యోగ,ఉపాధ్యాయుల జీవితాలతో ప్రభుత్వం చెలగాట మాడుతుందని,ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏమయ్యాయని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ఇకపైన ప్రభుత్వం స్పందించి పిఆర్సిపై ప్రకటన చేయాలని కోరారు.ఇంకా ఈ కార్యక్రమంలో గంగారం మండల బాధ్యులు పెనుక.వీరస్వామి,ఉపాధ్యాయులు ఇర్ప.కీర్తిప్రియ,యాదగిరి,భరత్,రేణేశ్వర్,సూర్యనారాయణ,సిద్దబోయిన.సాంబయ్య పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

## ఎమ్మెల్యే సతీమణి ప్రజా గాయని పుష్ప




నకిరేకల్,తెలంగాణ సేన: : నకిరేకల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక షిరిడి సాయి దేవాలయం వ్యవస్థాపక అధ్యక్షుడు కాసం లింగయ్య సహకారంతో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల కు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి ప్రముఖ ప్రజా గాయని వేముల పుష్ప హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు ఆదర్శనీయంగా ఉన్నాయని అభినందించారు. క్లబ్ అధ్యక్షుడు రేపాల సతీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ రంజిత్ కుమార్, డాక్టర్ వై. మోహన్ రెడ్డి, కందాల పాపిరెడ్డి, ఎన్. రామ్మోహన్ రావు, ఎల్లపు రెడ్డి యాదగిరి రెడ్డి, నవ్య క్లబ్ అధ్యక్షురాలు రమాదేవి, ప్రకాష్ రావు,సూర్య చంద్రావు, అండెం వెంకన్న, తక్కల్లపల్లి ప్రభాకర్ రావు, కాసం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కొండపోచమ్మ డైరెక్టర్ గుండు లక్ష్మణ్ కు సన్మానం



**సిద్దిపేట** జిల్లా గజ్వేల్ పట్టణంలోని పద్మశాలి సహకార సంఘంలో గురువారం పద్మశాలి కులస్తుడైన ప్రజ్ఞాపూర్ కు చెందిన గుండు లక్ష్మణ్ కొండపోచమ్మ డైరెక్టర్ గా నియమించినందుకు పద్మశాలి సహకార సంఘంలో అధ్యక్షుడు దేవులపల్లి రాజారాం ఆధ్వర్యంలో పాలకవర్గం ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా పద్మశాలి నాయకులు సంఘం మాజీ అధ్యక్షులు దుర్గాప్రసాద్. గాడి పల్లి శ్రీనివాస్. సంఘం అధ్యక్షులు దేవులపల్లి రాజారాం. యువజన సంఘం అధ్యక్షులు ప్రేమ్ కుమార్లు. మాట్లాడుతూ పద్మశాలి నాయకులు ఐక్యంగా ఉండి పదవులు సాధించా లని కులస్తులందరూ ఏకంగా ఒకే మాటపై ఉండి రాజకీయాల్లో అత్యంత ఉన్నత శిఖరాలకు ఎదగాలని గుండు లక్ష్మణ్ గారు రాజకీయాల్లో ఉంటూ తన ఉనికిని చాటుకుంటూ ఈరోజు కొండపోచమ్మ దేవస్థానం డైరెక్టర్ గా పదవి బాధ్యతలు స్వీకరించడం జరిగిందని పద్మశాలి రాజకీయంగా ఎదగాలని అందరూ కలిసిమెలిసి ఉండాలని పార్టీలు వేరైనా కులం అభిమానం ఉండాలని అందరూ ఏకంగా ఉంటే రాజకీయంగా ఎదుగుదల ఉంటుందని అన్నారు కార్యక్రమంలో సూరంలింగం విజయకుమార్ శివకుమార్ పాచకండిశ్రీనివాస్ మహేందర్. మహేష్. పోశెట్టి. తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల రగడ..!!

## గవర్నర్‌పై ఆశలు, పార్టీలకు అగ్నిపరీక్ష!




**నిర్మల్:జూలై 17:తెలంగాణ సేన న్యూస్.** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో, బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించిన ఆర్డినెన్స్ రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర కలకలం రేపుతోంది. ఈ ఆర్డినెన్స్ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ వద్దకు చేరి రెండు రోజులు గడిచినా, ఆయన ఇంకా సంతకం చేయలేదు. ఈ అంశంపై తుది నిర్ణయం తీసుకునే ముందు గవర్నర్ న్యాయసలహా తీసుకుంటున్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. నేడు లేదా రేపు ఆర్డినెన్స్ ఆమోదంపై స్పష్టత వచ్చే అవకాశం ఉండగా, దీనిపై బీసీ వర్గాల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. మరోవైపు, ఆర్డినెన్స్‌కు ఆమోదం లభిస్తుందనే ధీమాతో రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఎంపీటీసీ, జెడ్పీటీసీ రిజర్వేషన్లు, ఎన్నికల షెడ్యూల్‌ను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించిన విషయం తెలిసిందే.

**ఆర్డినెన్స్ ఆమోదంపై సందిగ్ధత: గవర్నర్ వైఖరి కీలకం**

సాధారణంగా, రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించిన ఆర్డినెన్స్‌లకు గవర్నర్ ఆమోదం తెలపడం ఒక సంప్రదాయ ప్రక్రియ. అయితే, కొన్ని సందర్భాల్లో న్యాయపరమైన లేదా రాజ్యాంగపరమైన సందేహాలు తలెత్తినప్పుడు గవర్నర్ న్యాయ సలహా తీసుకోవడం లేదా ఆర్డినెన్స్‌ను తిరిగి ప్రభుత్వానికి పంపడం జరుగుతుంది. ప్రస్తుతం గవర్నర్ న్యాయ సలహా తీసుకుంటున్నారనే వార్తలు, ఈ ఆర్డినెన్స్ చట్టబద్ధతపై కొన్ని ప్రశ్నలు ఉన్నాయనే చర్చకు దారితీశాయి. ముఖ్యంగా, సుప్రీంకోర్టు తీర్పుల ప్రకారం, మొత్తం రిజర్వేషన్లు 50% మించకూడదు. ప్రస్తుతం తెలంగాణలో బీసీలకు 34% రిజర్వేషన్లు ఉండగా, ఇప్పుడు 42%కి పెంచడం ద్వారా మొత్తం రిజర్వేషన్ల శాతం 50% పరిమితిని దాటుతుందా అనే అంశంపై గవర్నర్ న్యాయ నిపుణుల అభిప్రాయాన్ని కోరుతున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ ఈ శాతం దాటితే, అది కోర్టులో సవాలు చేయబడే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో, గవర్నర్ రాజ్యాంగబద్ధంగా వ్యవహరిస్తూ, ఎటువంటి న్యాయపరమైన చిక్కులు లేకుండా ఆర్డినెన్స్‌ను ఆమోదించాలని చూస్తున్నారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తి సహకారం అందిస్తారా లేదా అనేది ఆయన తుది నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది.

**42% బీసీ రిజర్వేషన్లు: బీఆర్ఎస్, బీజేపీ అడ్డుకుంటాయా?**

ఈ 42% బీసీ రిజర్వేషన్ల ఆర్డినెన్స్‌ను ప్రతిపక్షాలైన బీఆర్ఎస్ మరియు బీజేపీ అడ్డుకుంటాయా అనే ప్రశ్న ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాల్లో ప్రధానంగా మారింది. బీసీలకు అధిక రిజర్వేషన్లు కల్పించడం అనేది అన్ని రాజకీయ పార్టీలకు అత్యంత సున్నితమైన అంశం. ఒకవేళ ఈ ఆర్డినెన్స్ ఆమోదించబడితే, బీసీ వర్గాల మద్దతు కాంగ్రెస్‌కు లభిస్తుందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ పరిణామాన్ని అడ్డుకోవడానికి బీఆర్ఎస్, బీజేపీలు న్యాయపరంగా లేదా రాజకీయంగా ప్రయత్నిస్తాయా అనేది ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.

బీజేపీ విషయానికి వస్తే, కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీగా, రిజర్వేషన్ల విషయంలో సుప్రీంకోర్టు తీర్పులకు కట్టుబడి ఉండాలనే వైఖరిని అవలంబించవచ్చు. ఒకవేళ 42% రిజర్వేషన్లు 50% పరిమితిని మించిపోతే, దాన్ని సవాలు చేసే అవకాశం ఉంది. ఇది తమ రాజకీయ అజెండాకు కూడా అనుకూలంగా మలుచుకోవడానికి ప్రయత్నించవచ్చు. బీఆర్ఎస్ పార్టీ ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ఎదురుదాడి చేస్తోంది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తూ, “నా రూటుకు రావాల్సిందే” అంటూ సవాళ్లు విసురుతున్నారు. రిజర్వేషన్ల అంశంపై బీఆర్ఎస్ ఎలాంటి వైఖరి తీసుకుంటుందో చూడాలి. ఒకవేళ బీసీ రిజర్వేషన్లను అడ్డుకునే ప్రయత్నం చేస్తే, బీసీ వర్గాల నుండి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కోవాల్సి వస్తుంది.

**బీసీ వర్గాలలో ఆందోళన, పార్టీలకు అగ్నిపరీక్ష**

బీసీలకు 42% రిజర్వేషన్లు అనే అంశం బీసీ వర్గాలలో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఒకవేళ ఈ ఆర్డినెన్స్ ఆమోదం పొందకపోయినా, లేదా దీనిని అడ్డుకోవడానికి ఏ పార్టీ ప్రయత్నించినా, బీసీలు తిరగబడక తప్పదనే చర్చ జరుగుతోంది. బీసీ ఓటు బ్యాంక్ రాష్ట్ర రాజకీయాల్లో కీలకమైనది కాబట్టి, ఏ పార్టీ కూడా వారిని వ్యతిరేకించే సాహసం చేయదు. బీజేపీ, బీఆర్ఎస్ ఒకవేళ ఈ రిజర్వేషన్లను అడ్డుకునే ప్రయత్నం చేస్తే, బీసీల ఆగ్రహానికి గురికాక తప్పదు. ఇది రాబోయే స్థానిక ఎన్నికల్లో వారి అవకాశాలను తీవ్రంగా దెబ్బతీస్తుంది.

ప్రస్తుతం అందరి దృష్టి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మపైనే ఉంది. ఆయన రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్నప్పటికీ, రాజకీయ విశ్లేషకులు ఆయన నిర్ణయంపై ఆసక్తిగా ఉన్నారు. గవర్నర్ బీసీల పక్షాన నిలుస్తారా లేదా అనే చర్చ నడుస్తోంది. న్యాయ సలహా తీసుకున్న తర్వాత, ఆయన ఆర్డినెన్స్‌ను ఆమోదించి బీసీల ఆకాంక్షలకు అనుగుణంగా నిర్ణయం తీసుకుంటారా, లేక న్యాయపరమైన చిక్కులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వానికి తిరిగి పంపుతారా అనేది చూడాలి. గవర్నర్ ఏ నిర్ణయం తీసుకున్నా, అది రాష్ట్ర రాజకీయాలపై, ముఖ్యంగా బీసీ ఓటు బ్యాంక్‌పై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుంది. కేటీఆర్, హరీష్ రావు వంటి బీఆర్ఎస్ కీలక నాయకులు ఈ అంశంపై మౌనంగా ఉండటం, ఇది కేవలం ఒక “డ్రామా”లో భాగమా అనే అనుమానాలకు తావిస్తోంది. బీసీలను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందడానికి ప్రయత్నిస్తున్నారా అనే చర్చ కూడా జరుగుతోంది. మొత్తంగా, బీసీ రిజర్వేషన్ల ఆర్డినెన్స్ తెలంగాణ రాజకీయాల్లో ఒక కీలక మలుపుగా మారనుంది. గవర్నర్ నిర్ణయం, ప్రతిపక్షాల వైఖరి, మరియు బీసీ వర్గాల స్పందన ఈ స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలను గణనీయంగా ప్రభావితం చేయనున్నాయి.



వెంక గారి భూమయ్య
సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ
9848559863

# హుజూరాబాద్ లో టెన్త్ విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేసిన కేంద్ర మంత్రి

## సైకిళ్లు అందుకున్న విద్యార్థుల్లో అవధుల్లేని ఆనందం

## బండి సంజయ్ ప్రసంగిస్తున్నంత సేపు విజిల్స్, నినాదాలతో కేరింతలు కొట్టిన విద్యార్థులు

**తెలంగాణ సేన హుజూరాబాద్ ప్రతినిధి జూలై 17 :** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థినీ, విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేయాలనే ఆలోచనకు కారణం ప్రజా సంగ్రామ యాత్రేనని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. ప్రజా సంగ్రామ యాత్రలో కాళ్లకు చెప్పులు కూడా లేకుండా ఎంతో మంది పిల్లలు ఎండలో నడుస్తూ ప్రభుత్వ పాఠశాలలకు వెళుతున్న బాధాకరమైన ద్రుశ్యాలను కళ్లారా చూశానని చెప్పారు. దీనిని ద్రుష్టిలో ఉంచుకునే కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదువుకునే విద్యార్థులందరికీ ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈరోజు హుజూరాబాద్ ప్రభుత్వ హైస్కూల్ గ్రౌండ్ లో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే టెన్త్ విద్యార్థినీ, విద్యార్థులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ తన చేతుల మీదుగా సైకిళ్లను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి నిర్వహించిన సైకిల్ ర్యాలీలో బండి సంజయ్ పాల్గొని కాసేపు సైకిల్ తొక్కారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి బండి సంజయ్ తోపాటు జిల్లా అదనపు కలెక్టర్ తోపాటు విద్యాశాఖ అధికారులు, బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతున్నంతసేపు సైకిళ్లు అందుకున్న బాలబాలికల ఆనందానికి అవధుల్లేవు. విజిల్స్, చప్పట్లు కొడుతూ నినాదాలు చేస్తూ తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ చేసిన ప్రసంగంలో ఏమన్నారంటే...విద్యార్థుల మొట్ట మొదటి ఇష్టమై ఆస్తి సైకిల్. ఆ ఆస్తిని నేను మీకు అందజేస్తున్నా. ఇది ప్రియతమ ప్రధాని నరేంద్రమోదీ ఇస్తున్న గిఫ్ట్. సక్రమంగా వినియోగించుకోండి. ఓట్లేసి గెలిపించిన ప్రజల కోసం గొప్ప కార్యాన్ని చేయాలని ప్రధాని మోదీ పదేపదే స్ఫూర్తిదాయకమైన సందేశం ఇస్తుంటారు. అందులో భాగంగానే ఈరోజు ‘మోదీ గిఫ్ట్’ పేరుతో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ప్రభుత్వ స్కూళ్లలో టెన్త్ చదివే విద్యార్థులందరికీ ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేస్తున్నాం. ఇప్పటికే కరీంనగర్, సిరిసిల్లలో సైకిళ్లను పంపిణీ చేశాం. ఈరోజు హుజూరాబాద్ లో పంపిణీ చేస్తున్నం. ఈ మూడు ప్రాంతాల్లో ప్రతి ఒక్క విద్యార్థికి సైకిల్ అందిన తరువాతే ఇతర నియోజకవర్గాల్లో పంపిణీ చేస్తాం. దాదాదాపు 20 వేలకుపైగా సైకిళ్లను పంపిణీ చేస్తున్నాం. ఇది నా సొంత ఆస్తి కాదు. ప్రభుత్వ నిధులు కాదు. కొన్ని సంస్థలు, దయార్ధ్ర హ్రుదయులు ఇచ్చిన సీఎస్సార్ ఫండ్ తో ఈ సైకిళ్లను కొనుగోలు చేసి పేద విద్యార్థులకు పంపిణీ చేస్తున్నా.

సైకిల్ ఇవ్వాలనే ఆలోచన ఎందుకు వచ్చిందంటే...

నేను పేదరికం నుండి వచ్చిన. నాకు చిన్నప్పుడు సైకిల్ తొక్కాలనే కోరిక ఉండేది కాదు. కొనే స్థోమత లేకుండే. మా నాన్న పదేపదే అడిగితే 15 పైసలు ఇచ్చేవారు. ఆ పైసలతో గంట సేపు కిరాయికి సైకిల్ తీసుకుని తొక్కేవాడిని.





నేను ప్రజా సంగ్రామ యాత్ర చేస్తున్న సమయంలో 1650 కి.మీల దూరం పాదయాత్ర చేసిన. పాలమూరులో యాత్ర చేస్తున్న సమయంలో ఓ ఊరికి వెళ్లి కూలీలను కలిసిన. ఆ పక్కనే ఉన్న గుడిసెను చూపి ఇది కూలిపోయే గుడిసె. ఆ ఇంట్లో ముసలమ్మ, ఓ మానసిక వికలాంగుడైన బాలుడు ఉన్నాడు. స్కూల్ కు వెళ్లడం లేదని అతనిని పిచ్చోడిగా ముద్ర వేశారు. కానీ ఆ బాబును చూస్తే చాలా యాక్టివ్ గా కన్పించిండు. అతనిని పిలిచి నువ్వు స్కూల్ కు పోవాలంటే ఏం చేయాలి? నీ ఫ్రెండ్స్ ఎవరు? అని అడిగిన. అప్పుడు సార్... నా ఫ్రెండ్స్ అందరి దగ్గర సైకిళ్లున్నాయి. నేను సైకిల్ తొక్కాలని వెళితే దగ్గరకు రానీయడం లేదు. అందుకే నాకు స్కూల్ కు వెళ్లాలన్పించడం లేదు. అని అంటే సైకిల్ ఇప్పిస్తే స్కూల్ కు వెళతావా? అని అడిగితే ఎగిరి గంతేసి వెళతానని చెప్పారు. నేను వెంటనే సైకిల్ షాపుకు తీసుకుని సైకిల్ ఇప్పించా. అప్పటి నుండి ఆ అబ్బాయి రెగ్యులర్ గా స్కూల్ కు వెళుతున్నాడు. నా పాదయాత్రలో వేలాది మంది పిల్లలకు చెప్పులు కూడా లేకుండా ఎండలో తిరిగిన ద్రుశ్యాలు కన్పించినయ్. కొన్ని వేల మందికి చెప్పులు కొనించిన. ఇయాళ నేను ఎంపీగా గెలిచానంటే 50 శాతం పిల్లలే కారణం. వాళ్లే నాకు ఓట్లేయించి గెలిపించారు.






ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు స్కూల్ కు వెళ్లాలంటే ఇంటి నుండి చాలా దూరం నడిచి వెళ్తున్నారు. ఆటోలు, బస్సుల్లో వెళదామంటే పైసలుండవు. సొంతంగా బండి కొనే స్థోమత ఉండదు. ముఖ్యంగా టెన్త్ క్లాస్ పిల్లలకు స్పెషల్ క్లాస్ లు ఉంటాయి. దీంతో చాలా ఇబ్బంది పడుతున్న విషయాన్ని ద్రుష్టిలో ఉంచుకుని ఈ సైకిళ్ల పంపిణీని చేపట్టినం. ఈ సైకిళ్ల పంపిణీ సక్సెస్ ఫుల్ గా జరుగుతోంది. దేశవ్యాప్తంగా సానుకూల చర్చ జరుగుతోంది.

విద్యపట్ల మోదీ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్దిని వివరించాలి. యూపీఏ హయాంలో (2014 15 బడ్జెట్‌లో) విద్యా రంగానికి కేంద్రం 68 వేల 728 కోట్లు మాత్రమే కేటాయిస్తే... ఈ ఒక్క ఏడాదే(2025 26) 1 లక్షా 28 వేల 650 కోట్ల రూపాయలు కేటాయించింది. మోదీ 11 ఏళ్ల పాలనలో ఒక్క విద్యా రంగానికే దాదాపు 8 లక్షల కోట్ల రూపాయలకుపైగా ఖర్చు చేశారు. మోదీ ప్రభుత్వం వచ్చాక విద్యా రంగంలో వచ్చిన మార్పులను ఒక్కసారి గమనించండి. భేటీ బచావో భేటీ పడావో, సమగ్ర శిక్షా అభియాన్ సహా కేంద్రం విద్య కోసం అమలు చేస్తున్న కార్యక్రమాలను, నవోదయ, ఏకలవ్య, సైనిక్ స్కూళ్లను ఏర్పాటు చేస్తున్నారు. మీరంతా కష్టపడి తలదించుకుని చదవండి. తల ఎత్తుకునేలా ఉన్నత స్థానానికి చేరుకోండి. పట్టుదల, క్రమశిక్షణ, లక్ష్యం ఉంటేనే సక్సెస్ అవుతారనే విషయాన్ని గుర్తుంచుకోండి. దీనికి బాబాసాహెబ్ అంబేద్కరే పెద్ద ఉదాహరణ. తినడానికి తిండిలేక పేదరికంలో ఉంటూ అంటరానివాడి అని హేళన చేసినా పట్టించుకోలే. అన్నీ దిగమింగుకుంటూ ఉన్నత చదువులు చదివి గొప్ప రాజ్యాంగాన్ని అందించి ఈ దేశ తలరాతనే మార్చేశారు. నరేంద్రమోదీ కూడా అంతే. పేదరికం నుండి వచ్చి చాయ్ అమ్ముకుంటూ ఎదిగిన నాయకుడు. ఈరోజు ప్రధాని అయ్యాక భారత్ ను ప్రపంచంలోనే నెంబర్ వన్ గా తీర్చిదిద్దేందుకు క్రుషి చేస్తున్నారు.

త్వరలోనే ప్రభుత్వ పాఠశాలల్లో ఎల్ కేజీ నుండి 6వ తరగతి వరకు ‘మోదీ కిట్స్’ ను పంపిణీ చేస్తాం. ఒక స్కూల్ బ్యాగ్ తోపాటు వాటర్ బాటిల్, పెన్ను, పెన్సిళ్లు, నోట్ పుస్తకాలు, రబ్బర్ ను ‘మోదీ కిట్స్’ పేరుతో అందిస్తా. తప్పనిసరిగా వినియోగించుకుని బాగా చదువుకుని రాణించాలని విద్యార్థులతో అన్నారు

# యువత సన్మార్గంలో నడవాలి

## సీఐ సూర్యప్రకాష్




**కొత్తగూడ తెలంగాణ సేన. :** మండలంలోని స్థానిక కొత్తగూడ పోలీస్ స్టేషన్ లో పత్రికా ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా సమావేశంలో గూడూరు సిఐ సూర్య ప్రకాష్ వారు మాట్లాడుతూ తల్లి దండ్రులు ప్రతిరోజు వారి పిల్లలను క్రమశిక్షణతో పాటు వారి విద్య పెరుగుదల అన్ని గమనించాలి ముఖ్యంగా యువత గుట్కా, అంబర్ గంజాయి, నికోటిన్ మద్యపానానికి డ్రగ్స్ కు బానిస అవుతున్నారు మత్తులో వారు దేనికైనా తెగించి అనేక నేరాలకు పాల్పడుతున్నారు పిల్లల పట్ల బాధ్యత ముఖ్యంగా తల్లిదండ్రులదే పాఠశాల మరియు కళాశాలలో ఉపాధ్యాయులు లెక్షరర్ లు ముఖ్యంగా వారికి క్రమశిక్షణ నేర్పాలి క్రీడలలో నైపుణ్యం పెంచాలి సరైన సమయంలో విద్యను అందించాలి ప్రతిరోజు వివిధ దినపత్రికలు వారికి అలవాటు చేయాలి సమాజంలో జరిగే విజ్ఞానాన్ని నేర్పాలి అందించాలి వారు తెలుసుకోవాలి నేటి యువత రేపటి భవిష్యత్తు గ్రామాలలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే గ్రామ ప్రజాప్రతినిధులు పెద్దలు దొర పటేల్ అట్టి సమాచారాన్ని స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారాన్ని అందించాలి నేరస్థులు ఎంతటి వారైనా ఉపేక్షించమని చట్టారితే ఎత్తకు చర్యలు ఉంటాయని అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక కొత్తగూడ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కుశ కుమార్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలంటూ టి యు జేఏసీ ఆధ్వర్యంలో అంబేద్కర్ కు వినతి






**హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్:** తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్ లోయర్ ట్యాంక్ బండ్ వద్ద అంబేద్కర్ విగ్రహంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టి యు జె ఏ సి చైర్మన్ సుల్తాన్ యాదగిరి మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తొలిదశ ఉద్యమంలో 369 మంది తుపాకి తూటాలకు బలైపోయారు అని, మలి దశ ఉద్యమంలో 1200 మంది ఆత్మ బలిదానాలు చేసుకుంటున్నారు.మిగిలిన ఉద్యమకారులు, శారీరకంగా, వృత్తి రిత్యా ఆర్థిక పరంగా అన్ని రకాలుగా నష్టపోయినారు.ఇప్పటి ప్రభుత్వమైనా ఉద్యమకారులకు అన్ని రకాలుగా ఆదుకుంటుందని ఆశిస్తున్నాము అని తెలిపారు. ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వెంటనే గుర్తింపు కార్డులు ఇవ్వాలి అని, 250 గజాల స్థలంలో నాలుగు గదుల ఇల్లు నిర్మించి ఇవ్వాలి, ప్రతి నెల 30 వేల రూపాయల (పెన్షన్ గౌరవ వేతనం) ఇవ్వాలి అని, తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టి యు జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండా యాదగిరి, గుండమల్ల శ్రీను, మోత్కూర్ మల్లేశం, డోలక్ యాదగిరి, స్వరూప, బాబన్న, డి లక్ష్మి, గందమల్ల యాదగిరి, పాండు,కే రాజేంద్ర ప్రసాద్, గిరిపల్లి మల్లేశం, గంగిరాజు, నాచాం శంకర్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ ఈ కాయలు ఎక్కడ కనిపించినా సరే.. విడిచిపెట్టకుండా తెచ్చుకుని తినండి.. ఎందుకంటే..?



మార్కెట్‌లో మీరు అనేక రకాల కూరగాయలను చూస్తుంటారు. వాటిల్లో చౌ చౌ కూడా ఒకటి. వీటినే కయోట్ స్క్వాష్ అని కూడా పిలుస్తారు. తెలుగులో సీమ వంకాయలని అంటారు. ఇవి చూసేందుకు ఒక మార్కెట్‌లో మీరు అనేక రకాల కూరగాయలను చూస్తుంటారు. వాటిల్లో చౌ చౌ కూడా ఒకటి. వీటినే కయోట్ స్క్వాష్ అని కూడా పిలుస్తారు. తెలుగులో సీమ వంకాయలని అంటారు. ఇవి చూసేందుకు ఒక రకమైన జామకాయలను పోలి ఉంటాయి. అయితే ఇది కూరగాయ రకానికి చెందినది. దీన్ని కూరగా చేసుకుని తింటారు. ఇందులో అనేక పోషకాలు ఉంటాయి. ఈ క్రమంలోనే సీమ వంకాయలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. 1 కప్పు ఉడకబెట్టిన సీమ వంకాయలను తింటే సుమారుగా 39 క్యాలరీల శక్తి లభిస్తుంది. పిండి పదార్థాలు 9 గ్రాములు, ప్రోటీన్లు 2 గ్రాములు, కొవ్వు 0.5 గ్రాములు, ఫైబర్ 4 గ్రాములు లభిస్తాయి. అలాగే వీటిలో విటమిన్లు బి9, సి, కె, బి6, మాంగనీస్, కాపర్, జింక్, పొటాషియం, మెగ్నిషియం, ఐరన్, ఫాస్ఫరస్, క్యాల్షియం కూడా ఉంటాయి. ఇవి మనకు పోషణను అందిస్తాయి.

**గుండె ఆరోగ్యానికి..**

సీమ వంకాయలను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక యాంటీ ఆక్సిడెంట్లను పొందవచ్చు. ముఖ్యంగా విటమిన్ సి లభిస్తుంది. ఫ్లేవనాయిడ్స్, ఫినోలిక్ సమ్మేళనాలు కూడా వీటిల్లో ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. తరచూ వీటిని తింటుంటే క్యాన్సర్, గుండె జబ్బులు, నాడీ సంబంధ వ్యాధులు వచ్చే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయని సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాల్లో తేలింది. వీటిని ఆహారంలో భాగం చేసుకుంటే కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. బీపీ నియంత్రణలోకి వస్తుంది. వీటిల్లో ఉండే ఫ్లేవనాయిడ్స్ రక్త నాళాల్లో కొలెస్ట్రాల్ పేరుకుపోకుండా చూస్తాయి. దీంతో రక్త నాళాలు ఆరోగ్యంగా ఉంటాయి. బీపీ నియంత్రణలో ఉంటుంది. కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు.

**డయాబెటిస్ ఉంటే..**

సీమ వంకాయల్లో పిండి పదార్థాలు చాలా తక్కువగా ఉంటాయి. పైగా ఫైబర్ అధికంగా ఉంటుంది. అందువల్ల వీటిని తింటే రక్తంలో చక్కెర స్థాయిలు నెమ్మదిగా పెరుగుతాయి. ఇది షుగర్ ఉన్నవారికి ఎంతగానో మేలు చేసే విషయం. వీటిని తినడం వల్ల శరీరం ఇన్సులిన్‌ను మరింత మెరుగ్గా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. సీమవంకాయల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. కనుక వీటిని తింటే పేగుల్లో మలం సులభంగా కదులుతుంది. దీని వల్ల మలబద్దకం తగ్గుతుంది. ఇవి ప్రీ బయోటిక్ ఆహారంగా కూడా పనిచేస్తాయి. అందువల్ల వీటిని తింటే జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. దీని వల్ల జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. సాధారణ జీర్ణ సమస్యలు రాకుండా అడ్డుకోవచ్చు.

**బరువు తగ్గేందుకు..**

సీమ వంకాయల్లో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. పైగా ఫైబర్ అధికంగా ఉంటుంది. అందువల్ల వీటిని తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. అధికంగా బరువు ఉన్నవారు సీమ వంకాయలను తరచూ తింటుంటే బరువును తగ్గించుకోవచ్చు. వీటిని తింటే గర్భిణీలకు సైతం ఎంతగానో మేలు జరుగుతుంది. ఈ కాయల్లో ఫోలేట్ అధికంగా ఉంటుంది. ఇది గర్భంలో ఉన్న శిశువు ఎదుగుదలకు సహాయ పడుతుంది. కనుక గర్భిణీలు వీటిని తరచూ తినాలి. ఈ కాయల్లో యాంటీ ఆక్సిడెంట్లు చాలా శక్తివంతంగా ఉంటాయి. అందువల్ల వీటిని తింటే క్యాన్సర్ కణాలు నాశనం అవుతాయి. క్యాన్సర్లు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. ఇలా సీమ వంకాయలను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు.

# మన వంట ఇంట్లో ఉండే జాజికాయతో ఇన్ని ఉపయోగాలు ఉన్నాయా..?



జాజికాయ గురించి అందరికీ తెలిసిందే. ఇది మన వంట ఇంటి మసాలా దినుసుల్లో ఒకటిగా ఉంది. దీన్ని అనేక వంటల తయారీలో ఉపయోగిస్తారు. దీంతో వంటలకు చక్కని రుచి, వాసన వస్తాయి. అయితే ఆయుర్వేద ప్రకారం జాజికాయ అనేక లాభాలను అందిస్తుంది. జాజికాయ గురించి అందరికీ తెలిసిందే. ఇది మన వంట ఇంటి మసాలా దినుసుల్లో ఒకటిగా ఉంది. దీన్ని అనేక వంటల తయారీలో ఉపయోగిస్తారు. దీంతో వంటలకు చక్కని రుచి, వాసన వస్తాయి. అయితే ఆయుర్వేద ప్రకారం జాజికాయ అనేక లాభాలను అందిస్తుంది. ఇందులో యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ ఆక్సిడెంట్, సెడేటివ్ గుణాలు ఉంటాయి. అందువల్ల అనేక వ్యాధులకు ఇది ఔషధంగా పనిచేస్తుంది. అయితే జాజికాయను చాలా స్వల్ప మోతాదులో తీసుకోవాల్సి ఉంటుంది. లేదంటే శరీరం విష తుల్యంగా మారుతుంది. భ్రాంతి, వికారం, తల తిరగడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అయితే జాజికాయను స్వల్ప మోతాదులో తీసుకుంటే ఆరోగ్యకరమైన ప్రయోజనాలను పొందవచ్చని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు.

**నిద్రలేమి సమస్యకు..**

నిద్రలేమి సమస్య ఉన్నవారికి జాజికాయ అద్భుతమైన ఔషధంగా పనిచేస్తుంది. ఇందులో మైరిస్టిసిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది సెడేటివ్‌గా పనిచేస్తుంది. నాడీ మండల వ్యవస్థను ప్రశాంతంగా ఉండేలా మారుస్తుంది. కొద్దిగా జాజికాయ పొడిని తీసుకోవాలి. పావు టీస్పూన్ మోతాదులో లేదా అందులో సగం మోతాదులో ఈ పొడిని తీసుకుని దాన్ని ఒక గ్లాస్ గోరు వెచ్చని పాలలో కలిపి తాగాలి. రాత్రి నిద్రించేందుకు 30 నిమిషాల ముందు ఇలా తాగాల్సి ఉంటుంది. దీంతో ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్ వంటి మానసిక సమస్యలు తగ్గుతాయి. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. జీర్ణ సమస్యలకు కూడా జాజికాయ అద్భుతంగానే పనిచేస్తుంది. పావు టీస్పూన్ మోతాదులో జాజికాయ పొడిని తీసుకుని ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో వేసి కలపాలి. ఇందులోనే ఒక టీస్పూన్ తేనె వేసి కలపాలి. ఈ మిశ్రమాన్ని రోజుకు ఒక్కసారి తాగాలి. ఇలా చేస్తుంటే జీర్ణ వ్యవస్థలో ఉండే గ్యాస్ మొత్తం బయటకు పోతుంది. జీర్ణాశయ ఎంజైమ్‌లు ఉత్పత్తి అవుతాయి. దీంతో తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. అజీర్తి తగ్గుతుంది.

**నొప్పులను తగ్గించడంలో..**

నొప్పులను తగ్గించడంలోనూ జాజికాయ అద్భుతంగా పనిచేస్తుంది. ఇందులో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ, అనాల్జెసిక్ గుణాలు ఉంటాయి. కొద్దిగా జాజికాయ పొడిని తీసుకుని కొబ్బరినూనె లేదా నువ్వుల నూనెలో వేసి కలపాలి. ఈ మిశ్రమాన్ని కాస్త వేడి చేయాలి. అనంతరం దీన్ని నొప్పి ఉన్న ప్రదేశంలో రాసి కట్టు కట్టాలి. రాత్రి పూట ఇలా చేయాలి. దీంతో కీళ్ల నొప్పులు, కండరాల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. తలనొప్పి ఉన్నవారు జాజికాయ పొడిని గోరు వెచ్చని నీటిలో కలిపి మెత్తని పేస్ట్‌లా చేసి దాన్ని నుదుటిపై రాయాలి. కాసేపు అయ్యాక కడిగేయాలి. ఇలా చేస్తుంటే తలనొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది.

**దగ్గు, జలుబుకు..**

కొద్దిగా జాజికాయ పొడిని తీసుకుని అందులో తేనె, అల్లం రసం వేసి కలిపి రోజుకు 2 సార్లు తీసుకోవాలి. ఇలా చేస్తుంటే ముక్కు దిబ్బడ, దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే గోరు వెచ్చని పాలలో కాస్త జాజికాయ పొడిని కలిపి కూడా తాగవచ్చు. ఇలా చేస్తున్నా కూడా దగ్గు, జలుబు, ఇతర శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. జాజికాయ పొడిలో కొద్దిగా రోజ్ వాటర్ వేసి కలిపి మెత్తని పేస్ట్ లా మార్చాలి. దీన్ని మొటిమలపై రాసి 15 నిమిషాలు అయ్యాక కడిగేయాలి. రోజూ ఇలా చేస్తుంటే మొటిమలు పోతాయి. ముఖం కాంతివంతంగా మారుతుంది. యవ్వనంగా కనిపిస్తారు. ముఖంపై ఉండే నల్లని మచ్చలతోపాటు కళ్ల కింద ఉండే డార్క్ సర్కిల్స్‌కు కూడా ఈ చిట్కా పనిచేస్తుంది. అలాగే జాజికాయ పొడి, తేనె, నిమ్మరసం కలిపి ఈ మిశ్రమాన్ని రాస్తుంటే ముఖంపై ఉండే మృత చర్మ కణాలు తొలగిపోతాయి. ముఖానికి సహజసిద్ధమైన నిగారింపు వస్తుంది. ఇలా జాజికాయను ఉపయోగించి అందాన్ని కూడా మెరుగు పరుచుకోవచ్చు. ఈ విధంగా జాజికాయ మనకు అనేక విధాలుగా పనిచేస్తుంది

# ఈ దుంపను చాలా మంది తేలిగ్గా తీసుకుంటారు.. కానీ దీంతో కలిగే లాభాలు ఏమిటో తెలుసా..?



ప్రకృతిలో మనకు అనేక రకాల దుంపలు అందుబాటులో ఉన్నాయి. ఒక్కో దుంప ఒక్కో ప్రత్యేకతను కలిగి ఉంటుంది. వాటిల్లో కంద కూడా ఒకటి. దీన్నే పులగంద అని కూడా అంటారు. ఆంగ్లంలో ఎలిఫెంట్ ఫుట్ లేదా ఎలిఫెంట్ యామ్ అని పిలుస్తారు. ప్రకృతిలో మనకు అనేక రకాల దుంపలు అందుబాటులో ఉన్నాయి. ఒక్కో దుంప ఒక్కో ప్రత్యేకతను కలిగి ఉంటుంది. వాటిల్లో కంద కూడా ఒకటి. దీన్నే పులగంద అని కూడా అంటారు. ఆంగ్లంలో ఎలిఫెంట్ ఫుట్ లేదా ఎలిఫెంట్ యామ్ అని పిలుస్తారు. దీంతో అనేక రకాల వంటకాలను చేస్తుంటారు. కంద పులుసు, వేపుడు, టమాటా కూర వంటివి చేసి తింటారు. ఈ దుంప వాస్తవానికి ఎంతో రుచిగా ఉంటుంది. అయితే దీన్ని వండే ముందు బాగా కడగాల్సి ఉంటుంది. మీద ఉండే పొట్టు తీసి బాగా కడిగి అప్పుడే వండాలి. కందను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు. మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఇందులో ఉంటాయి. ఈ దుంపల్లో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. అనేక రకాల పోషకాలు లభిస్తాయి.

**జీర్ణ వ్యవస్థకు..**

100 గ్రాముల ఉడకబెట్టిన కందలో చాలా తక్కువ మొత్తంలో క్యాలరీలు ఉంటాయి. అలాగే సంక్లిష్టమైన పిండి పదార్థాలు, ఫైబర్, ప్రోటీన్లు, విటమిన్లు బి6, సి, బి9, బి1, బి2, బి3లతోపాటు పొటాషియం, మెగ్నిషియం, ఫాస్ఫరస్, ఐరన్, జింక్, కాపర్, మాంగనీస్, ఫ్లేవనాయిడ్స్, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఈ దుంపల్లో సమృద్ధిగా ఉంటాయి. కందను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల ఫైబర్ సమృద్ధిగా లభిస్తుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. మలబద్ధకం తగ్గేలా చేస్తుంది. కంద ప్రీ బయోటిక్ ఆహారంగా కూడా పనిచేస్తుంది. అంటే దీన్ని తింటే మన జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుందన్నమాట. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. కందను తింటే అజీర్తి ఉండదు. గ్యాస్ తగ్గిపోతుంది. పైల్స్ ఉన్నవారికి కంద ఎంతగానో మేలు చేస్తుంది. జీర్ణాశయం, పేగుల్లో ఉండే అల్సర్లు కూడా నయమవుతాయి.

**షుగర్, కొలెస్ట్రాల్‌కు చెక్..**

కంద గ్లైసీమిక్ ఇండెక్స్ చాలా తక్కువగా ఉంటుంది. పేరుకు దుంప అయినప్పటికీ దీన్ని తింటే రక్తంలో షుగర్ స్థాయిలు పెరగవు. పైగా కందలో ఆల్లన్‌టోయిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది శరీరం ఇన్సులిన్‌ను మెరుగ్గా ఉపయోగించుకునేలా చేస్తుంది. దీంతో షుగర్ స్థాయిలు తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. డయాబెటిస్ ఉన్నవారికి కంద ఎంతగానో మేలు చేస్తుంది. కందలో అధికంగా ఉండే ఫైబర్ మన శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. కందలో ఉండే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. శరీరంలో సోడియం స్థాయిలను నిర్వహిస్తాయి. దీంతో కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గడంతోపాటు రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ తగ్గుతుంది. హైబీపీ, గుండె జబ్బులు ఉన్నవారికి కంద ఎంతగానో మేలు చేస్తుంది.

**బరువు తగ్గేందుకు..**

పేరుకు దుంప అయినప్పటికీ కందను తింటే చాలా తక్కువగా క్యాలరీలు లభిస్తాయి. పైగా ఇందులో ఫైబర్ అధికంగా ఉంటుంది. అందువల్ల కందను తింటే ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. కడుపు నిండిన భావనతో ఉంటారు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. కందను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల బరువు తగ్గాలనుకునే వారికి ఎంతగానో మేలు జరుగుతుంది. దీంతో బరువును నియంత్రణలో ఉంచుకోవచ్చు. కందలో అనేక సమ్మేళనాలు ఉంటాయి. ఫ్లేవనాయిడ్స్ అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఇన్ ఫ్లామేటరీ కారకాలుగా పనిచేస్తాయి. వీటి వల్ల శరీరంలో ఉండే వాపులు, నొప్పులు తగ్గిపోతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. కందను తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే నొప్పుల నుంచి బయట పడవచ్చు. కందలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి, బీటా కెరోటిన్, ఫినోలిక్ సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. క్యాన్సర్, గుండె జబ్బులు రాకుండా చూస్తాయి. రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. ఇలా కందతో మనం అనేక లాభాలను పొందవచ్చు.

# ఫుడ్ పాయిజనింగ్ తస్మాత్ జాగ్రత్త



ఫుడ్ పాయిజనింగ్ విస్తృతంగా కనిపించే జబ్బు. నివారించదగ్గదే అయినప్పటికీ లక్షలాది మంది దీనితో బాధపడుతుంటారు. హానికరమైన బ్యాక్టీరియా, వైరస్, పరాన్నజీవుల కారణంగా ఫుడ్ పాయిజనింగ్ జరుగుతుంటుంది. ఫుడ్ పాయిజనింగ్ విస్తృతంగా కనిపించే జబ్బు. నివారించదగ్గదే అయినప్పటికీ లక్షలాది మంది దీనితో బాధపడుతుంటారు. హానికరమైన బ్యాక్టీరియా, వైరస్, పరాన్నజీవుల కారణంగా ఫుడ్ పాయిజనింగ్ జరుగుతుంటుంది. ఆహారాన్ని జాగ్రత్తగా నిల్వ ఉంచకపోవడం, వండకపోవడం వల్ల ఈ సమస్య తలెత్తుతుంది. కలుషిత ఆహారం, పానీయాల వల్ల ఓ మోస్తరు కడుపునొప్పి, అతిసారం, ఇతర పొట్ట సమస్యలు దాపురిస్తాయి. కిడ్నీ వైఫల్యం, ఇతర ప్రాణాంతకమైన పరిస్థితులు కూడా ఎదురుకావచ్చు. కాబట్టి, ఆహార పదార్థాలు వండటం, నిల్వ ఉంచడం, తినే విధానం విషయాల్లో చాలా జాగ్రత్తగా ఉండాలి. లక్షణాలుజి

రోగ కారక క్రిమిని బట్టి ఫుడ్ పాయిజనింగ్ తీవ్రత ఆధారపడి ఉంటుంది.

చాలామందిలో వికారం, వాంతులు ఉంటాయి.

ఓ మోస్తరు నుంచి తీవ్రమైన అతిసారం (డయేరియా) తలెత్తుతుంది.

కడుపులో అసౌకర్యం, నొప్పి కలుగుతాయి.

కొంతమందిలో జ్వరం కూడా కనిపిస్తుంది.

మరికొంతమందిలో తలనొప్పి, మగత లాంటివి కనిపిస్తాయి.

నివారణజి

ఆహారం తినడానికి ముందు, తర్వాత తినే పాత్రలు, చేతులను పరిశుభ్రంగా కడుక్కోవాలి.

హానికరమైన బ్యాక్టీరియా, వైరస్, ఇతర రోగ కారక క్రిములు నశించడానికి తగిన ఉష్ణోగ్రతలో వంట చేయాలి.

మూత ఉన్న పాత్రల్లో ఆహారాన్ని నిల్వ ఉంచాలి.

పాడైపోయే పదార్థాలను వీలైనంత త్వరగా రిఫ్రిజిరేటర్‌లో ఉంచాలి.

ఆహారం కలుషితం కాకుండా ఉండటానికి వండని పదార్థాలను, వండిన పదార్థాలను వేర్వేరుగా ఉంచాలి.

# దంత పరీక్ష వాయిదా వద్దు



పండ్లు బాగా ఉన్నాసరే ఏడాదికోసారి దంత పరీక్ష తప్పనిసరి. దీంతో నోట్లో ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉంటే ముందుగానే తెలుసుకోవచ్చు.పండ్లు బాగా ఉన్నాసరే ఏడాదికోసారి దంత పరీక్ష తప్పనిసరి. దీంతో నోట్లో ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉంటే ముందుగానే తెలుసుకోవచ్చు. సమస్య ముదరకుండా చూసుకోవచ్చు. రూట్ కెనాల్, పన్ను పీకించుకోవడం లాంటి బాధలను తప్పించుకోవచ్చు. సమస్య ఏదైనా చికిత్స కంటే నివారణే మంచిదని తెలిసిన విషయమే!తిన్న తర్వాత బ్రష్ చేసినా కూడా పండ్ల మీద, వాటి మధ్య పాచి, గార పేరుకుపోతాయి. దంత వైద్యుడి దగ్గరికి వెళ్తే పరీక్షలో భాగంగా ఆయన మీ పండ్లను శుభ్రం చేస్తాడు. వాటికి మెరుగుపెడతాడు. అలా మీ దంతాలకు ఇంకా ఏవైనా సమస్యలు ఉన్నాయా అని తెలుసుకుంటాడు. క్యావిటీలు రాకుండా నివారిస్తాడు.చిగుళ్ల వ్యాధులకు అడ్డుకట్టపాచి, గారను తొలగించకపోతే చిగుళ్ల ఇన్ఫెక్షన్లు బాధిస్తాయి. చిగుళ్ల దగ్గర పేరుకునే గార చిగుళ్లను, పంటిని వేరుచేస్తుంది. ఇన్ఫెక్షన్ తీవ్రమైతే చిగురు, పంటిని పట్టి ఉంచే కణజాలం క్షీణించడం మొదలవుతుంది. వాస్తవంగా చిగుళ్ల వ్యాధి అంటే ఇదే. ఈ దశలో చిగుళ్ల నుంచి రక్తం కారడం, వాపులాంటివి కనిపిస్తాయి. పండ్లు వదులుకావడం, ఊడిపోవడం సహజంగానే జరిగిపోతుంటాయి. ఈ దశలోఅడ్వాన్స్‌డ్ చికిత్స అవసరమవుతుంది.ఎక్స్‌రే సాయంతోదంత వైద్యుడి దగ్గరికి వెళ్లినప్పుడు మీ పంటిని, దవడ ఎముకను ఎక్స్‌రే తీస్తాడు. దీని సాయంతో చిగుళ్లు, దవడలో ఏ సమస్య ఉందో చూస్తాడు. తగిన పరిష్కారం సూచిస్తాడు.మీ నవ్వులు బలంగా, మాటలు స్పష్టంగా ఉండేందుకు ఏడాదికోసారైనా దంత పరీక్ష చేయించుకోండి. నోటి ఆరోగ్యాన్ని కాపాడుకోండి

# వర్షాకాలంలో రోజూ తేనెను తప్పనిసరిగా తీసుకోవాల్సిందే.. ఎందుకంటే..?



ప్రకృతి మనకు అందించిన అనేక సహజసిద్ధమైన ఆహారాల్లో తేనె కూడా ఒకటి. ఆయుర్వేదంలో తేనెకు ఎంతో ప్రాధాన్యతను కల్పించారు. అనేక రకాల వ్యాధులను నయం చేసేందుకు ఔషధంగా తేనెను ఉపయోగిస్తారు. ప్రకృతి మనకు అందించిన అనేక సహజసిద్ధమైన ఆహారాల్లో తేనె కూడా ఒకటి. ఆయుర్వేదంలో తేనెకు ఎంతో ప్రాధాన్యతను కల్పించారు. అనేక రకాల వ్యాధులను నయం చేసేందుకు ఔషధంగా తేనెను ఉపయోగిస్తారు. ఇతర మూలికలతో దీన్ని కలిపి తీసుకుంటారు. తేనెలో అద్భుతమైన ఔషధ గుణాలు ఉంటాయి. అయితే వర్షాకాలంలో రోజూ తేనె తీసుకోవాలని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. తేనెలో ఉండే యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ ఫంగల్, యాంటీ మైక్రోబియల్ గుణాలు ఈ సీజన్‌లో మనకు కలిగే వ్యాధులను తగ్గించడంలో సహాయం చేస్తాయని అంటున్నారు. తేనెను రోజూ ఉదయం పరగడుపున ఒక టీస్పూన్ మోతాదులో తీసుకోవచ్చు. లేదా ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కలిపి తాగవచ్చు. రాత్రి పూట ఒక గ్లాస్ గోరు వెచ్చని పాలలో కలిపి కూడా తేనెను తీసుకోవచ్చు. దీంతో అనేక లాభాలు కలుగుతాయి.

**రోగ నిరోధక శక్తికి..**

తేనెలో యాంటీ ఆక్సిడెంట్లు, అనేక రకాల బి విటమిన్లు, విటమిన్ సి, క్యాల్షియం, కాపర్, ఐరన్, మెగ్నిషియం, మాంగనీస్, ఫాస్ఫరస్, పొటాషియం, జింక్ వంటి మినరల్స్ సమృద్ధిగా లభిస్తాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తాయి. రోజూ ఉదయం పరగడుపునే తేనె తీసుకోవడం వల్ల శరీరం వ్యాధి నిరోధకశ శక్తిని పెంచుకుని రోగాలు, ఇన్ఫెక్షన్లపై పోరాటం చేస్తుంది. శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. తేనె దగ్గుకు సహజసిద్ధమైన ఔషధంగా పనిచేస్తుంది. ఈ సీజన్‌లో చాలా మంది దగ్గు సమస్యతో బాధపడుతుంటారు. అలాంటి వారు పూటకు ఒక టీస్పూన్ చొప్పున తేనెను తీసుకుంటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. అలాగే జలుబు, గొంతులో గరగర, మంట, గొంతు నొప్పి వంటి సమస్యల నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది.

**జీర్ణ సమస్యలకు..**

వర్షాకాలంలో కలుషిత ఆహారం, నీరు వంటివి తీసుకోవడం వల్ల ఫుడ్ పాయిజనింగ్ అవుతుంది. విరేచనాలు తలెత్తుతాయి. అయితే తేనె వీటికి చక్కని పరిష్కారంగా పనిచేస్తుంది. తేనెను తీసుకుంటే జీర్ణ వ్యవస్థలో ఉండే క్రిములు నశిస్తాయి. దీంతో ఫుడ్ పాయిజనింగ్ నుంచి కోలుకుంటారు. జీర్ణ వ్యవస్థ సైతం ఆరోగ్యంగా ఉంటుంది. జీర్ణాశయంలో మంచి బ్యాక్టీరియా పెరుగుతుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. వర్షాకాలంలో వచ్చే జీర్ణ సమస్యల నుంచి సురక్షితంగా ఉండవచ్చు. తేనె మన శరీరానికి సహజసిద్ధంగా శక్తిని అందిస్తుంది. ఉదయం తేనెను తీసుకోవడం వల్ల శరీరం ఉత్సాహంగా మారుతుంది. చురుగ్గా ఉంటారు. యాక్టివ్‌గా పనిచేస్తారు. రోజంతా శక్తి స్థాయిలు అలాగే ఉంటాయి. నీరసం, అలసట తగ్గుతాయి. రోజంతా తిరిగే వారు లేదా శారీరక శ్రమ చేసేవారు ఉదయం తేనె తీసుకుంటే నీరసం, అలసట రాకుండా చూసుకోవచ్చు

**శ్వాసకోశ సమస్యలకు..**

తేనెలో సహజసిద్ధమైన యాంటీ మైక్రోబియల్, యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. అందువల్ల శరీరంలో ఉండే బ్యాక్టీరియా, ఫంగస్ నశిస్తాయి. ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షణ లభిస్తుంది. గాయాలు, పుండ్లు త్వరగా మానిపోతాయి. చర్మ సమస్యలు, ఇన్‌ఫెక్షన్ల నుంచి బయట పడవచ్చు. వర్షాకాలం సీజన్‌లో చాలా మందికి చర్మ సమస్యలు వస్తుంటాయి. కానీ తేనె తీసుకుంటే చర్మానికి రక్షణ లభిస్తుంది. శ్వాసకోశ సమస్యలను తగ్గించడంలో తేనె అద్భుతంగా పనిచేస్తుంది. తేనెను తీసుకుంటే దగ్గు, జలుబు తగ్గిపోతాయి. గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫం పోతుంది. శ్వాస నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. గాలి సరిగ్గా లభిస్తుంది. ఈ విధంగా ఈ సీజన్‌లో తేనెను తీసుకోవడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

## షుగర్ పేషెంట్స్.. ప్రతి రోజు చపాతీలు తినడం ఆరోగ్యానికి మంచిదేనా..?



ఇటీవలి కాలంలో చాలా మంది ప్రధానంగా డయాబెటిస్ బారిన పడుతున్నారు. అదేనండి.. షుగర్ బారిన. ఈ వ్యాధి బారిన పడ్డ బాధితులు ఆహారపు అలవాట్లను పూర్తిగా మార్చేసుకుంటున్నారు. బారిన పడుతున్నారు. అదేనండి.. షుగర్ బారిన. ఈ వ్యాధి బారిన పడ్డ బాధితులు ఆహారపు అలవాట్లను(పూర్తిగా మార్చేసుకుంటున్నారు. అన్నంను పూర్తిగా పక్కనబెట్టి.. రొట్టెల వైపు మొగ్గు చూపుతున్నారు. అది జొన్న రొట్టె కావొచ్చు.. గోధుమ పిండితో తయారు చేసిన చపాతీలు కావొచ్చు. మరి షుగర్ వ్యాధిగ్రస్తులు ప్రతి రోజు చపాతీలు తినడం ఆరోగ్యానికి మంచిదేనా..? అనే విషయం తెలుసుకుందాం.అన్నంతో పోల్చితే.. చపాతీలు డయాబెటిస్ రోగులకు మంచిదని చెప్పొచ్చు. ఎందుకంటే చపాతీల్లో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. సో చపాతీలు రక్తంలో షుగర్ లెవల్స్‌ను నెమ్మదిగా పెంచుతాయని చెబుతున్నారు. కాబట్టి డయాబెటిస్‌తో బాధపడుతున్న వారికి లేదా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించాలనుకునే వారికి చపాతీలు మంచిదే అని సూచిస్తున్నారు. రక్తంలో గ్లూకోజ్, కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది కాబట్టి.. ప్రతి రోజు చపాతీలు తినడం వల్ల లాభాలే ఉన్నాయని చెబుతున్నారు.మలబద్ధకం నివారణకు..రక్తంలో గ్లూకోజ్, కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడమే కాదు.. మలబద్ధకం నివారణకు కూడా చపాతీలు ఉపయోగపడుతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. చపాతీలకు ఉపయోగించే గోధుమ పిండిలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఈ ఫైబర్ జీర్ణక్రియకు సహాయపడుతుంది. దీంతో మలబద్ధకం నివారించడంతో పాటు పేగుల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.బరువు నియంత్రణకు..బరువు నియంత్రణకు కూడా చపాతీలు దోహదపడుతాయి. ఒక చపాతీలో సుమారు 70 నుంచి 100 కేలరీలు ఉంటాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. చపాతీలో ఫైబర్ అధికంగా ఉండడం వల్ల కడుపు నిండినట్లు అనిపిస్తుంది. తద్వారా ఆకలి వేయదు. దీంతో బరువు తగ్గేందుకు కూడా చపాతీలు సహాయపడుతాయి.

## కస్టమర్లకు గుడ్‌న్యూస్.. ఇప్పుడు సూపర్ ఫాస్ట్ ఇంటర్నెట్.. సిమ్‌ని ఇలా చేయండి!




బీఎస్ఎన్ఎల్ ఇప్పుడు క్రమంగా దేశవ్యాప్తంగా 4+ నెట్‌వర్క్‌ను అందిస్తోంది. పాత 2+/3+ సిమ్ కార్డులు 4+ నెట్‌వర్క్‌కు పూర్తిగా మద్దతు ఇవ్వవు. కొత్త 4+ సిమ్ కార్డులతో ఇంటర్నెట్ వేగం, కాల్ కనెక్టివిటీ, డేటా సేవలు మెరుగుపడతాయి. భవిష్యత్తులో బీఎస్ఎన్ఎల్.. భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ ఇప్పుడు దేశవ్యాప్తంగా తన 4+ నెట్‌వర్క్‌ను విస్తరిస్తోంది. అలాగే త్వరలో 5+ సేవలను ప్రారంభించాలని కూడా యోచిస్తోంది. బీఎస్ఎన్ఎల్ వినియోగదారులు తమ పాత 2+ / 3+ సిమ్ కార్డును 4+ లేదా 5+ సిమ్‌కు అప్‌గ్రేడ్ చేయడం అవసరం అయింది. తద్వారా వారు మెరుగైన నెట్‌వర్క్ కవరేజ్, హై-స్పీడ్ ఇంటర్నెట్, మెరుగైన కాలింగ్ అనుభవాన్ని పొందవచ్చు. మీరు కూడా పాత సిమ్‌ను ఉపయోగిస్తుంటే మరియు ఇంటి నుండి ఆన్‌లైన్‌లో సిమ్‌ను ఎలా అప్‌గ్రేడ్ చేయాలో ఆలోచిస్తుంటే ఈ వార్త మీ కోసమే. మీ పాత సిమ్‌ను 4+ / 5+ సిమ్‌కు అప్‌గ్రేడ్ చేయడానికి దశల వారీ పద్ధతిని తెలుసుకోవడం చాలా ముఖ్యం.

**BSNL 4G/5G సిమ్‌కి అప్‌గ్రేడ్ చేయడం ఎందుకు అవసరం?**

బీఎస్ఎన్ఎల్ ఇప్పుడు క్రమంగా దేశవ్యాప్తంగా 4+ నెట్‌వర్క్‌ను అందిస్తోంది. పాత 2+/3+ సిమ్ కార్డులు 4+ నెట్‌వర్క్‌కు పూర్తిగా మద్దతు ఇవ్వవు. కొత్త 4+ సిమ్ కార్డులతో ఇంటర్నెట్ వేగం, కాల్ కనెక్టివిటీ, డేటా సేవలు మెరుగుపడతాయి. భవిష్యత్తులో బీఎస్ఎన్ఎల్5+ సేవను ప్రారంభించినప్పుడు 4+ అప్‌గ్రేడ్ ఉన్న సిమ్‌లు మాత్రమే దీనికి మద్దతు ఇస్తాయి.

## ఫ్లైట్ కిటికీలు గుండ్రంగా ఎందుకు ఉంటాయో తెలుసా..? అసలు కారణాలు ఇవే!



విమానాలు తక్కువ వేగంతో నడిచేవి. దాని కారణంగా ఇంధనం ఖరీదైనది. ఖర్చు కూడా ఎక్కువ. విమానంలో ప్రయాణించే ట్రెండ్ పెరగడంతో విమానయాన సంస్థలు ఇంధనం కారణంగా ఖర్చును తగ్గించుకునేందుకు వేగాన్ని పెంచాయి. వేగం పెరిగినప్పుడు పెరిగిన ఒత్తిడిని తగ్గించడానికి..మీరు విమానంలో ప్రయాణించే వారికి విండో సీట్ అంటే ఎంతో ఇష్టం. అయితే ఒక్క విషయం మాత్రం గమనించాలి. అది విమానం కిటికీ. సాధారణంగా విండో చతురస్రాకారంగా ఉంటుంది. కానీ విమానం కిటికీల విషయంలో అలా ఉండదు. ఇది రౌండ్ ఆకారంలో ఏర్పాటు చేస్తారు. ఇలా విండోలు ఎందుకు ఉంటాయో మీరెప్పుడైనా గమనించారా..? ఇలా ఉండటం వెనుక భద్రతకు సంబంధించిన కారణాలు ఉన్నాయని విమాన టెక్ నిపుణులు చెబుతున్నారు. రీడర్స్ డైజెస్ట్ నివేదిక ప్రకారం.. విమానం కిటికీలు ఎల్లప్పుడూ గుండ్రంగా ఉండవు. 1950లకు ముందు విమానంలోని కిటికీలు చతురస్రాకారంలో ఉండేవి. ఆ యుగంలో ఏరో విమానాలు తక్కువ వేగంతో కదులుతాయి. ఈనాటి కంటే కొంచెం తక్కువగా ప్రయాణించేవి. ఇప్పుడు కిటికీలు గుండ్రంగా ఉంటాయి.

**గాలి పీడనం**: ఇలా చేయడానికి చాలా కారణాలు ఉన్నాయి. విల్లీస్ ఓర్లాండో, స్కాట్ చిప్ ఫ్లైట్ కోసం అని ప్రొడక్ట్ ఆపరేషన్స్ స్పెషలిస్ట్ చెప్పారు. మొదటి కారణం విమానం భద్రతకు సంబంధించినది. విమానం ఆకాశంలో ఎగురుతున్నప్పుడు గాలి పీడనం పెరుగుతుంది. రౌండ్ విండో కారణంగా ఈ గాలి పీడనం దానిలోని ప్రతి భాగంపై సమానంగా వస్తుంది. అలాగే విండోస్‌కు పగుళు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. ఆకాశంలో ప్రయాణించే విమానం వెలుపల, లోపల చాలా గాలి ఒత్తిడి ఉంటుంది. గుండ్రని కిటికీల కారణంగా ఫ్లైట్ సమయంలో తరచుగా గాలి పీడనం మారడం వల్ల కిటికీలు దెబ్బతినే ప్రమాదం చాలా తక్కువగా ఉంటుంది. ఇది కాకుండా విమానం వేగం పెరగడం, ఎక్కువ ఎత్తులో ప్రయాణించడం వల్ల ఈ ఒత్తిడి మరింత ఎక్కువ అవుతుంది.

**ఒత్తిడిని తగ్గించడానికి రౌండ్ విండోస్:** 1950 సంవత్సరానికి ముందు విమానాలు తక్కువ వేగంతో నడిచేవి. దాని కారణంగా ఇంధనం ఖరీదైనది. ఖర్చు కూడా ఎక్కువ. విమానంలో ప్రయాణించే ట్రెండ్ పెరగడంతో విమానయాన సంస్థలు ఇంధనం కారణంగా ఖర్చును తగ్గించుకునేందుకు వేగాన్ని పెంచాయి. వేగం పెరిగినప్పుడు పెరిగిన ఒత్తిడిని తగ్గించడానికి రౌండ్ విండోస్ ఏర్పాటు చేస్తున్నారు. అలాగే చదరస్రాకారపు కిటికీల కంటే గుండ్రని కిటికీలు చాలా అందంగా కనిపిస్తాయి. ఇలా అన్నింటిని పరిగణలోకి తీసుకుని విమానాలకు ఇలాంటి కిటికీలను అమర్చుతున్నారు.

## 5 నిమిషాల్లో 100 శాతం ఛార్జ్.. ఒక్కసారి ఛార్జ్ చేస్తే 3000 కి.మీ మైలేజీ!



టయోటా, శామ్‌సంగ్ వంటి అనేక ప్రధాన ప్రపంచ బ్యాటరీ తయారీ కంపెనీలు 2027 నుండి 2030 నాటికి సాలిడ్-స్టేట్ బ్యాటరీలను తయారు చేయడం ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. అయితే, హువావే ఇటీవలి వాదన అందరినీ ఆశ్చర్యపరిచింది.. ప్రపంచవ్యాప్తంగా ఎలక్ట్రిక్ ఫోర్-వీలర్లకు డిమాండ్ వేగంగా పెరుగుతోంది. ముఖ్యంగా భారత మార్కెట్లో గత కొన్ని నెలలుగా దానిలో పెరుగుదల కనిపిస్తోంది. ఇప్పుడు చైనీస్ టెక్ కంపెనీ హువావే ఈ విభాగానికి సంబంధించి గొప్ప ఆవిష్కరణ చేసింది. కంపెనీ కొత్త సాలిడ్-స్టేట్ ఎలక్ట్రిక్ వెహికల్ బ్యాటరీని అభివృద్ధి చేసినట్లు పేర్కొంది. ఇది ఒకే ఛార్జ్‌లో 3000 కి.మీ కంటే ఎక్కువ పరిధిని ఇస్తుంది. ఇది కాకుండా దీనిని కేవలం 5 నిమిషాల్లో పూర్తిగా ఛార్జ్ చేయవచ్చు.

**బ్యాటరీ 5 నిమిషాల్లో పూర్తిగా ఛార్జ్:** ఈ ఎలక్ట్రిక్ వాహన బ్యాటరీలో నైట్రోజన్-డోప్డ్ సల్ఫైడ్ ఎలక్ట్రోలైట్ ఉందని కంపెనీ దాఖలు చేసిన పేటెంట్ చూపిస్తుంది. ఇది శక్తి సాంద్రతను 400-500 కి పెంచుతుంది. ఇది ఇప్పటికే ఉన్న లిథియం-అయాన్ బ్యాటరీల కంటే రెండు నుండి మూడు రెట్లు ఎక్కువ. అల్ట్రా-ఫాస్ట్ ఛార్జింగ్ కేవలం 5 నిమిషాల్లో 0-100% ఛార్జ్ అవుతుంది. ప్రస్తుతం ఘన-స్థితి బ్యాటరీల వాణిజ్యీకరణలో అతిపెద్ద అడ్డంకి లిథియం ఇంటర్‌ఫేస్ స్థిరీకరణ, హానికరమైన దుష్ప్రభావాల ప్రమాదాన్ని తగ్గించడం. సల్ఫైడ్ ఎలక్ట్రోలైట్‌ల నైట్రోజన్ డోపింగ్ ద్వారా ఈ రెండు సవాళ్లను పరిష్కరించవచ్చని పేటెంట్ చూపిస్తుంది.

**1kWh ధర దాదాపు రూ.1.20 లక్షలు**

సల్ఫైడ్ ఎలక్ట్రోలైట్లు చాలా ఖరీదైనవి. kWhకి దాదాపు $1,400 (సుమారు రూ. 1.20 లక్షలు) ఖర్చవుతాయని చెబుతున్నారు.

**3000 కి.మీ కంటే ఎక్కువ డ్రైవింగ్ పరిధి**

హువావే అందించే సింగిల్ ఛార్జ్‌పై 3000o కి.మీ డ్రైవింగ్ రేంజ్ (చైనా లైట్-డ్యూటీ వెహికల్ టెస్ట్ సైకిల్) ఆధారంగా ఉందని కూడా గమనించాలి. దీనికి విరుద్ధంగా, మనం సైకిల్‌ను పరిగణనలోకి తీసుకుంటే ఇది 2000o కి.మీ.కి తగ్గించబడుతుంది. ఇది ఇప్పటికీ ప్రపంచంలోని ఏ ప్రాంతంలోనైనా అమ్మకానికి అందుబాటులో ఉన్న ఏ ఎలక్ట్రిక్ వాహనం కంటే చాలా ఎక్కువ. హువావే ప్రస్తుతం పవర్ బ్యాటరీలను తయారు చేసే వ్యాపారంలో లేదు. కానీ ఇటీవలి కాలంలో బ్యాటరీ పరిశోధన, సామగ్రిలో కంపెనీ చేసిన భారీ పెట్టుబడులు భవిష్యత్తులో ప్రధాన స్రవంతి కంపెనీగా మారాలని భావిస్తున్నాయని చూపిస్తున్నాయి. టయోటా, శామ్‌సంగ్ వంటి అనేక ప్రధాన ప్రపంచ బ్యాటరీ తయారీ కంపెనీలు 2027 నుండి 2030 నాటికి సాలిడ్-స్టేట్ బ్యాటరీలను తయారు చేయడం ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. అయితే, హువావే ఇటీవలి వాదన అందరినీ ఆశ్చర్యపరిచింది. అది నిజమైతే, ఇది ఎలక్ట్రిక్ వాహన పరిశ్రమను పూర్తిగా మార్చగలదు. ఒక సంచలనమే అని చెప్పాలి. అల్ట్రా-ఫాస్ట్ ఛార్జింగ్ రేట్లకు మద్దతు ఇవ్వడానికి సరిపోని మౌలిక సదుపాయాలు కూడా ఒక ప్రధాన సవాలు.

## ఇక దూసుకెళ్లాల్సిందే.. గంటకు 320 కిలోమీటర్లు..

# భారత్‌లో పరుగులు పెట్టనున్న బుల్లెట్ రైలు ఇదే..



భారత్‌లో బుల్లెట్ రైలు రయ్ రయ్ మంటూ పరుగులు పెట్టబోతుందా అంటే.. వచ్చే ఏడాది ఇది నిజం కాబోతుంది అంటుంది కేంద్రం. దేశంలో తొలి బుల్లెట్ ట్రైన్ ట్రాక్ పనులు ఎక్కడి వరకు వచ్చాయి?. మన దగ్గర ఎటువంటి బుల్లెట్ ట్రైన్స్ వినియోగించబోతున్నారో.. చూద్దాం. వచ్చే ఏడాది భారత్‌లో బుల్లెట్ ట్రైన్ ట్రయల్ రన్ నిర్వహించేలా వాయువేగంతో పనులు చేస్తుంది రైల్వేశాఖ. బుల్లెట్ ట్రైన్ ముంబై అహ్మదాబాద్ కారిడార్ పొడవు 508 కిలోమీటర్లు. ఇందులో 310 కిలోమీటర్ల వయాడక్ట్‌ల నిర్మాణం పూర్తయింది. బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టులో కీలకంగా మారిన 21 కిలోమీటర్ల అండర్ వాటర్ టన్నెల్ కూడా పూర్తి చేశారు అధికారులు. దీంతో ఈ ప్రాజెక్టులో మేజర్ మైల్ స్టోన్ సాధించినట్లైంది. ఇక ట్రాక్ నిర్మాణం, ఎలక్ట్రికల్ వర్క్, స్టేషన్స్, బ్రిడ్జిల నిర్మాణం వేగంగా పూర్తి చేస్తున్నారు. 15 రివర్ బ్రిడ్జిల నిర్మాణం ఇప్పటికే పూర్తయిందన్నారు అధికారులు. మరో 4 పూర్తి దశలో ఉన్నాయని తెలిపారు. మొత్తం 12 స్టేషన్లలో 5 కంప్లీట్ అవ్వగా.. మరో మూడు పూర్తి దశకు చేరుకున్నాయి. బాంద్రా కుర్లా కాంప్లెక్స్ దగ్గర నిర్మించే స్టేషన్ ఇంజినీరింగ్ మార్వెల్‌గా చెబుతున్నారు. భూమికి 32మీటర్ల లోతులో ఈ స్టేషన్ నిర్మాణం ఉండబోతుందని అధికారులు చెబుతున్నారు. జపాన్ నుంచి బుల్లెట్ ట్రైన్స్ తీసుకురానుంది భారత్. వ్యూహాత్మక భాగస్వామ్యం కింద జపాన్ భారత్‌కు రెండు షింకన్‌సెన్ రైళ్లయిన 3 సిరీస్‌లను బహుమతిగా ఇవ్వనుంది. ఇవి 2026 ప్రారంభంలో డెలివరీ చేయనున్నట్లు సంస్థ తెలిపింది. ఈ రైళ్లలో అత్యాధునిక తనిఖీ వ్యవస్థలు అమర్చబడి ఉంటాయి. ఇవి ట్రాక్ స్థితి, ఉష్ణోగ్రత, దుమ్ము నిరోధకత లాంటి సమాచారాన్ని నమోదు చేస్తాయి. ఈ డేటాను భవిష్యత్తులో మేక్ ఇన్ ఇండియా కింద రూపొందించే నెక్స్ట్ జనరేషన్ ట్రైన్స్.. 10 సిరీస్ బుల్లెట్ రైళ్ల తయారీలో ఉపయోగిస్తారు. బుల్లెట్ రైలు గంటకు 320 కిలోమీటర్ల గరిష్ఠ వేగంతో ప్రయాణించనుంది. ఈ 508 కి.మీ. పొడవైన కారిడార్‌లో ముంబై నుండి అహ్మదాబాద్ వరకు ప్రయాణం కేవలం 2 గంటల 7 నిమిషాల్లో పూర్తవుతుంది. ఈ మార్గంలో థానే విరార్, వాపి, సూరత్, వడోదర వంటి నగరాలు సహా 12 స్టేషన్లు ఉంటాయి. ఈ ప్రాజెక్ట్ కోసం 2016లో భారతదేశం-జపాన్ మధ్య ఒప్పందం కుదిరింది. ఇందులో భాగంగా ఆరు బుల్లెట్ రైళ్ల కారిడార్ల ఏర్పాటుకు సన్నాహాలు చేస్తుంది కేంద్రం.

**తప్పుడు ప్రచారం..**

అయితే.. ముంబై అహ్మదాబాద్ మధ్య జపనీస్ బుల్లెట్ రైలు నడవదంటూ అసత్య ప్రచారం కొనసాగుతోంది.. కొన్ని వార్తా నివేదికలు, సోషల్ మీడియా పోస్టులు తప్పుదారి పట్టించే విధంగా ఉన్నాయని.. వాటిని నమ్మొద్దని.. ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో సోమవారం తెలిపింది. "ముంబై-అహ్మదాబాద్ మార్గంలో జపనీస్ బుల్లెట్ రైలును నడపకూడదని రైల్వే మంత్రిత్వ శాఖ నిర్ణయించిందని కొన్ని కథనాలు, సోషల్ మీడియా పోస్టులు పేర్కొంటున్నాయి".. ఇదంతా అబద్ధం, నమ్మొద్దంటూ %ూ×దీ% తన %శ% హ్యాండిల్‌లో పేర్కొంది.

## నేడు తెలుగు రాష్ట్రాల్లో పెరిగిన బంగారం ధరలు.. తులం ఎంత అంటే?







బంగారం ప్రియులకు షాకింగ్ న్యూస్ నేడు బంగారం ధరలు పెరిగాయి. మన దేశంలో బంగారానికి ఉన్న డిమాండ్ దేనికి లేదు. ఏ శుభకార్యం అయినా సరే ముందుగా కొనుగోలు చేసేది బంగారమే, అయితే ఈ మధ్య గోల్డ్ రేట్స్ విపరీతంగా పెరుగుతూ సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి.

బంగారం ప్రియులకు షాకింగ్ న్యూస్ నేడు బంగారం ధరలు పెరిగాయి. మన దేశంలో బంగారానికి ఉన్న డిమాండ్ దేనికి లేదు. ఏ శుభకార్యం అయినా సరే ముందుగా కొనుగోలు చేసేది బంగారమే, అయితే ఈ మధ్య గోల్డ్ రేట్స్ విపరీతంగా పెరుగుతూ సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి. ఇక త్వరలో శ్రావణమాసం రానుంది ఈ సమయంలో చాలా మంది త మ ఇంట శుభ కార్యాలు నిర్వహించుకుంటారు. దీంతో చాలా మంది బంగారం కొనుగోలు చేయడానికి ఆసక్తికనబరుస్తారు. కానీ వారికి గోల్డ్ రేట్స్ పెరుగుతూ షాకిస్తున్నాయనే చెప్పాలి. కాగా, నేడు మంగళ వారం అంతర్జాతీయ మార్కెట్ లో బంగారం ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం.

జూలై 15, 2025న 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.99,890 గా ఉండగా,22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.91,560గా ఉంది.




జూలై 14, 2025 శుక్రవారం (నిన్న)24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.99,880గా ఉండగా,నేడు రూ.10 పెరగడంతో గోల్డ్ రేట్ రూ.99,890గా ఉంది. అలాగే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర నిన్న రూ.92,550గా ఉండగా, నేడు రూ.10 పెరగడంతో గోల్డ్ రేట్ రూ.91,560గా ఉంది.

ప్రముఖ నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే.. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.99,890 ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.91,560 లుగా ఉంది. ఇక వెండి కొనుగోలు చేసే వారికి మాత్రం గుడ్ న్యూస్ అని చెప్పాలి. నేడు సిల్వర్ ధర స్వల్పంగా తగ్గింది. కిలో వెండి పై రూ.100 తగ్గడంతో కేజీ వెండి రూ.124,900గా ఉంది.

విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,890 ఉంటే.. 22 క్యారెట్ల ధర రూ.91,560లుగా ఉంది. కిలో వెండి ధర రూ.124,900 లుగా ఉంది.వరంగల్ జిల్లాలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,890. 22 క్యారెట్ల ధర రూ.91,560లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర రూ.124,900లుగా ఉంది.

## ఆన్‌లైన్ మోసాలను నివారించే 5 గూగుల్ ట్రిక్స్ గురించి మీకు తెలుసా..?

సాంకేతికతతో రూపొందించబడిన వీడియోలు, ఆడియోలు నిజమైనవిగా కనిపించవచ్చు కానీ నకిలీవి కావచ్చు. స్కామర్లు ఎన్నికల ప్రచారంలో భాగంగా, అలాగే ఇతర పెట్టుబడి మోసం కోసం వీటిని ఉపయోగిస్తారు. ఈ ట్రిక్స్ పాటించడం వల్ల మీ డేటా సురక్షితంగా ఉంటుంది.. ఆన్‌లైన్ మోసాలు వేగంగా పెరుగుతున్నాయి. అటువంటి పరిస్థితిలో డీప్‌ఫేక్, నకిలీ యాప్‌లు, క్రిప్టో స్కామ్‌ల వంటి ఉపాయాలను నివారించడానికి గూగుల్ 5 ముఖ్యమైన చిట్కాలను అందించింది. ఈ ట్రిక్స్ పాటించడం వల్ల మీ డేటా సురక్షితంగా ఉంటుంది. ప్రస్తుతం జరుగుతున్న మోసాల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండటం చాలా ముఖ్యం.

**డీప్‌ఫేక్:** సాంకేతికతతో రూపొందించబడిన వీడియోలు, ఆడియోలు నిజమైనవిగా కనిపించవచ్చు కానీ నకిలీవి కావచ్చు. స్కామర్లు ఎన్నికల ప్రచారంలో భాగంగా, అలాగే ఇతర పెట్టుబడి మోసం కోసం వీటిని ఉపయోగిస్తారు.

**పెట్టుబడి ప్రణాళి:** క్రిప్టో ఇన్వెస్ట్‌మెంట్ స్కీమ్‌ల పట్ల జాగ్రత్తగా ఉండండి. మీ డబ్బును త్వరగా రెట్టింపు చేస్తామని ఏ పెట్టుబడి ప్రణాళిక వాగ్దానం చేయలేదు. ఇలాంటి లింకులు, వీడియోలు కనిపిస్తే గుడ్డిగా నమ్మకండి. ఇలాంటి వాటితో కూడా మిమ్మల్ని బురిడి కొట్టిస్తుంటారు.

**క్రెడిట్ కార్డు ఉందా? మీకో బిగ్ షాక్.. జూలై 15 నుంచి అమలు!**

నకిలీ యాప్‌లు, వెబ్‌సైట్‌లను గుర్తించండి: స్కామర్‌లు నిజమైన యాప్‌లు, వెబ్‌సైట్‌లను సృష్టించడం ద్వారా మీ వ్యక్తిగత డేటాను దొంగిలించవచ్చు. విశ్వసనీయ సోర్స్ నుంచి మాత్రమే యాప్‌లను డౌన్‌లోడ్ చేయండి. అలాగే వెబ్‌సైట్ ని జాగ్రత్తగా తనిఖీ చేయండి. ల్యాండింగ్ పేజీ క్లోకింగ్‌ను నివారించండి: కొన్ని వెబ్‌సైట్‌లు విభిన్న కంటెంట్‌ని చూపడం ద్వారా మీ డేటాను దొంగిలించడానికి ప్రయత్నిస్తాయి. పై శ్రద్ధ వహించండి. అలాగే భద్రతా ఫీచర్‌ను ఆన్‌లో ఉంచండి. ఈవెంట్‌ల సమయంలో తెలివిగా



ఉండండి: నకిలీ టిక్కెట్‌లు, క్రీడా ఈవెంట్‌లు, కచేరీల కోసం మైక్రో వెబ్ పేజీలలో విక్రయిస్తుంటారు. కొనుగోలు చేయడానికి ముందు వెబ్‌సైట్‌లో సరైన సమాచారాన్ని తనిఖీ చేయండి. ఇలాంటి సమయంలో టికెట్స్ ఎక్కువగా బుకింగ్ చేసుకుంటారని కూడా మిమ్మల్ని మోసగించేందుకు స్కామర్లు రెడీగా ఉంటారు.

## ఒక కోటి ఐదు లక్షల రుపాయలకు చేరిన బిట్ కాయిన్ విలువ..! మరింత పెరిగే ఛాన్స్..



పర్సనల్ ఫైనాన్సింగ్‌లో బిట్‌కాయిన్ ఒక కొత్త పెట్టుబడి ఎంపికగా మారింది. బిట్‌కాయిన్ ధర లక్షా 20వేల డాలర్ల గరిష్ఠానికి చేరింది. ఇన్వెస్టర్లు దీర్ఘకాలిక పెట్టుబడిగా బిట్‌కాయిన్‌ను పరిగణిస్తున్నారు. క్రిప్టో మార్కెట్‌లో చిన్నచిన్న ఒడిదొడుకులు ఉన్నప్పటికీ, భవిష్యత్తులో బిట్‌కాయిన్ ధర మరింత పెరగవచ్చునని నిపుణులు అంచనా వేస్తున్నారు. పర్సనల్ ఫైనాన్సింగ్ కేటగిరీలో బిట్‌కాయిన్ సరికొత్త పెట్టుబడి ఎంపికగా మారిపోయింది. దీంతో క్రిప్టో కాయిన్ రేటు తన సుదీర్ఘ ప్రయాణంలో 1లక్ష 20వేల డాలర్ల జీవితకాల గరిష్ఠానికి చేరుకుంది. అయితే ఇన్వెస్టర్లలో వచ్చిన అవగాహన, క్రిప్టోల వైపు వారి అడుగులు పెద్ద మార్పుగా పరిగణిస్తున్నట్లు ప్రముఖ క్రిప్టో ఎక్స్ఛేంజీ జియోటస్ సంస్థ పేర్కొంది. ఒకప్పుడు ఇంట్రాడే ట్రేడింగ్ కోసం క్రిప్టోల్లోకి వచ్చిన ఇన్వెస్టర్లు ప్రస్తుతం దానిని ఒక వ్యూహాత్మక దీర్ఘకాలిక అసెట్ క్లాస్ కింద పరిగణిస్తున్నట్లు వాలెట్ చేరికల్లో పెరుగుదల సూచిస్తోందని క్రిప్టో ఎక్స్ఛేంజీ వెల్లడించింది. ప్రస్తుతం వచ్చిన మార్పులు బిట్‌కాయిన్ వేగంగా సంపద సృష్టికి పునాది స్తంభంగా మారుతుందనే లోతైన మార్కెట్ నమ్మకాన్ని ప్రతిబింబిస్తోందని పేర్కొంది. ఇటీవల బిట్‌కాయిన్ తన టెక్నికల్ రెసిస్టెన్స్ లెవెల్ లక్ష 10 వేల డాలర్ల మార్కును అధిగమించటం ర్యాలీకి కారణంగా మారింది. దీనికి తోడు ఎథెరియం, సోలానా, కార్డానో, సుయి వంటి ఇతర కాయిన్స్ కూడా క్రిప్టో ఇన్వెస్టర్ల నుంచి మంచి ఆదరణను పొందుతున్నాయి. డేటా ప్రకారం ఈ ఏడాది బలమైన ట్రెండ్ కొనసాగే అవకాశం ఉందని ఊహించబడింది. ఈ క్రమంలో చిన్నచిన్న ఒడిదొడుకులు ఉన్నప్పటికీ క్రిప్టోల ప్రాభల్యం పెట్టుబడుల ప్రపంచంలో సుస్థిరంగా ముందుకు సాగుతుందని జియోటస్ భావిస్తోంది. ఈ క్రమంలో చాలా మంది ఇన్వెస్టర్లలో ఉండే అనుమానం బిట్‌కాయిన్ ర్యాలీ ఇంకెంత వరకు చేరుకుంటుంది అన్నదే. రేటు ఏకంగా లక్షా 50వేల డాలర్ల వరకు చేరుకునే అవకాశం ఉందని విక్రమ్ చెబుతున్నారు. మార్కెట్లలో ఓలటాలిటీ, ప్రాఫిట్ బుక్కింగ్, ఇతర ఒడిదొడుకులు ఉన్నప్పటికీ చాలా మంది తమ పోర్ట్ ఫోలియోలో క్రిప్టోలకు కొంత సముచిన మైత్రాన్ని కేటాయించి ముందుకు సాగటానికి ఇది సరైన సమయంగా జియోటస్ సీఈవో విక్రమ్ సుబ్బురాజ్ అభిప్రాయపడుతున్నారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
శుక్రవారం 18 - 07 - 2025



# రష్మిక 'గర్ల్‌ఫ్రెండ్' నుంచి తొలి పాట రిలీజ్

సాధారణంగా డ్యాన్స్ అనగానే గంతులు వేయడం లాంటి స్టెప్స్ చాలా వరకు ఉంటాయి. కానీ రష్మిక మాత్రం కాస్త డిఫరెంట్ సాంగ్‌లో కనిపించింది. డ్యాన్స్ కూడా అందుకు తగ్గట్లే ఉంది. ఈమె ప్రధాన పాత్రలో నటించిన 'ద గర్ల్ ఫ్రెండ్' మూవీ త్వరలో థియేటర్లలోకి రానుంది. ఈ క్రమంలోనే తొలి పాటని రిలీజ్ చేసి ప్రమోషన్స్ మొదలుపెట్టారు. 'నదివే' అంటూ సాగిన ఈ పాట.. ప్రేమ సాహిత్యం తరహాలో వెరైటీగా ఉంది. రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో రష్మిక లీడ్ రోల్ కాగా, 'దసరా' ఫేమ్ దీక్షిత్ శెట్టి ఈమె సరసన నటిస్తున్నాడు. యానిమల్, పుష్ప 2, ఛావా తదితర సినిమాలతో పాన్ ఇండియా వైడ్ బ్లాక్ బస్టర్స్ అందుకున్న రష్మిక చేసిన లేడీ ఓరియెంటెడ్ మూవీ ఇది. అల్లు అరవింద్ నిర్మించారు. తాజాగా రిలీజ్ చేసిన పాట చూడటానికి వినటానికి బాగానే ఉంది. మూవీని సెప్టెంబరు 5న విడుదల చేయాలనే ఆలోచనలో నిర్మాతలు ఉన్నట్లు తెలుస్తోంది.

# బ్లాక్ డ్రెస్సులో శ్రద్ధా దాస్ అందాల విందు





# 'స్పిరిట్' కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నా

ఇంటర్నెట్ డెస్క్: ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు నటి త్రిప్తి డిమ్రి ఆమె నటించిన 'ధడక్ 2' ఆగస్టు 1న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీని ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తన అప్‌కమింగ్ చిత్రాల గురించి పంచుకున్నారు. సందీప్ వంగా దర్శకత్వంలో తాను నటించిన 'స్పిరిట్' కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. "విభిన్నమైన కథల్లో నటించినప్పుడే నటిగా ఎదుగుదల ఉంటుంది. ఇండస్ట్రీలోని టాలెంటెడ్ డైరెక్టర్ల సినిమాల్లో నటించే అవకాశం రావడం గొప్ప బహుమతి. వేర్వేరు వ్యక్తులతో పనిచేయడం మంచి అనుభవం. వారి నుంచి ఎన్నో కొత్త విషయాలు నేర్చుకోవచ్చు. అవి కెరీర్‌కు ఎంతో ఉపయోగపడతాయి. నేను విశాల్ భరద్వాజ్ దర్శకత్వంలో ఓ సినిమాలో నటిస్తున్నాను. ఈ ఏడాదిలోనే అది విడుదల కానుంది. దానితో పాటు 'స్పిరిట్'లో నటిస్తున్నా. దీన్ని సందీప్ వంగా గొప్పగా తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రం విడుదల కోసం ఉత్సాహంగా ఉన్నాను. 'స్పిరిట్' ఓ అందమైన చిత్రం" అని త్రిప్తి తెలిపారు. జాన్వీ కపూర్ తొలి సినిమా 'ధడక్'. విజయవంతమైన ఈ రొమాంటిక్ ఫిల్మ్‌కు సీక్వెల్‌గా 'ధడక్ 2' రూపొందింది. అయితే ఈ సీక్వెల్‌లోనూ జాన్వీ నటిస్తారని అనుకున్నారు. అయితే ఆమెకు బదులుగా త్రిప్తిని తీసుకున్నారు దర్శకుడు. షాజియా ఇక్బాల్ దర్శకత్వంలో తెరకెక్కిన 'ధడక్'లో సిద్ధాంత్ చతుర్వేది సరసన త్రిప్తి కనిపించనున్నారు. ఇక ప్రభాస్ హీరోగా రానున్న 'స్పిరిట్' సినిమా కోసం సందీప్ వంగా మొదట దీపికా పదుకొణెను సంప్రదించినట్లు వార్తలు వచ్చాయి. తర్వాత కొన్ని రోజులకు ఈ ప్రాజెక్ట్‌లో త్రిప్తిని తీసుకుంటున్నట్లు టీమ్ ప్రకటించడం గమనార్హం.



# అవకాశాల వేటలో సక్సెస్‌ఫుల్ హీరోయిన్

ఒక్కోసారి సక్సెస్‌ఫుల్ నటి అని ముద్ర వేసుకున్నా అవకాశాలు ముఖం చాటేస్తుంటాయి. నటి ప్రియాంక మోహన్ పరిస్థితి ఇప్పుడు ఇలానే ఉంది. ఈ కన్నడ భామ మాతృభాషతో పాటు తెలుగు, తమిళం భాషల్లోనూ నటిస్తూ దక్షిణాది కథానాయకిగా పేరు తెచ్చుకున్నారు. ఈమె 2019లో కన్నడ చిత్రంతో కథానాయకిగా ఎంట్రీ ఇచ్చారు. ఆ తరువాత తెలుగులో నాని గ్యాంగ్‌లీడర్ చిత్రంలో నటించే అవకాశాన్ని అందుకున్నారు. ఆ చిత్రం ఓకే అనిపించుకుంది. ఆ తర్వాత తమిళంలో శివకార్తికేయన్‌కు జంటగా డాక్టర్, డాన్ చిత్రాల్లో వరుసగా నటించి మంచి విజయాన్ని అందుకున్నారు. అంతేకాకుండా గ్లామర్‌కు దూరంగా పక్కింటి అమ్మాయి ఇమేజ్‌ను సంపాదించుకున్నారు. ఇలా సూర్యతో ఎదర్కుమ్ తుణిందవన్ (ఈటీ), ధనుష్ సరసన కెప్టెన్ మిల్లర్ వంటి చిత్రాల్లో నటించి పాపులర్ అయ్యారు. ఆ మధ్య తెలుగులో నాని సరసన 'సరిపోదా శనివారం' చిత్రంలో నటించి మరో హిట్‌ను తన ఖాతాలో వేసుకున్నారు. అలాంటిది ఆ తరువాత అవకాశాలు కరువయ్యాయి. నటుడు ధనుష్ దర్శకత్వం వహించి నిర్మించిన 'జాబిలమ్మా నీకు అంత కోపమా' చిత్రంలో ప్రత్యేక పాటలో నటించారు. అంతే ఆ తరువాత తమిళంలో మరో అవకాశం రాలేదు. తెలుగులోనూ ఓజీ అనే ఒకే ఒక్క చిత్రం చేతిలో ఉంది. దీంతో మడి కట్టుకొని కూర్చుంటే ప్రయోజనం ఉండదని గ్రహించారో ఏమోగానీ గ్లామర్‌కు తెర రేపింది. తాజాగా వివిధ భంగిమల్లో ఫొటోలు తీయించుకుని సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేసింది. అందులో కొన్ని బ్లాక్ అండ్ వైట్ ఫొటోలు చోటు చేసుకున్నాయి. ఈ ఫొటోలు ఇప్పుడు నెట్టింట్లో వైరల్ అవుతున్నాయి.

# క్రైమ్ థ్రిల్లర్ 'ఆ గ్యాంగ్ రేపు 3' ట్రైలర్ రిలీజ్



వైరల్ షార్ట్ ఫిల్మ్ 'ఆ గ్యాంగ్ రేపు' సిరీస్ నుంచి మూడో భాగం, 'ఆ గ్యాంగ్ రేపు–3' ట్రైలర్ విడుదలైంది. ఇది త్వరలోనే ప్రముఖ ఓటీటీలో స్ట్రీమింగ్ కానుంది. ఇంతకు ముందు 45 మిలియన్లకు పైగా వ్యూస్‌తో 'ఆ గ్యాంగ్ రేపు' వైరల్ అవగా, దానికి కొనసాగింపుగా వచ్చిన 'ఆ గ్యాంగ్ రేపు–2' కూడా విమర్శకుల ప్రశంసలు పొందింది. దర్శకుడు యోగి కుమార్ ఈ క్రైమ్ థ్రిల్లర్‌ను ఎంతో భావోద్వేగంగా, వాస్తవానికి దగ్గరగా, ప్రేక్షకుల హృదయాలకు హత్తుకునేలా తెరకెక్కించారు. గతంలో ఆయన దర్శకత్వం వహించిన తొలి ఫీచర్ ఫిల్మ్ 'లవ్ యూ టూ' కూడా ఓటీటీలో మంచి ఆదరణ పొందింది. 'ఆ గ్యాంగ్ రేపు–3'తో దర్శకుడిగా తనకు మరింత గుర్తింపు వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ చిత్రంలో నరేన్ అన్నసాగరం మరియు ప్రీతి సుందర్ హీరో హీరోయిన్లుగా నటించారు. సహచర ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నోక్షియస్ నాగ్స్ నిర్మించిన ఈ చిత్రానికి, నాని ఐనవెల్లి అందించిన హ్యాండ్ హెల్డ్ స్టైల్ సినిమాటోగ్రఫీ విజువల్స్‌ను మరింత ఆకర్షణీయంగా మార్చింది. కథన వేగం, మూడ్‌ను పక్కాగా నిలబెట్టిన ఎడిటర్ అనిల్ కుమార్ జల్లు ఎడిటింగ్, సినిమా టెన్షన్‌ను అద్భుతంగా పటిష్టం చేసింది. 2017లో మొదటి షార్ట్ ఫిల్మ్ అవార్డు గెలుచుకున్న, కన్నడ హిట్ 'షుగర్ ఫ్యాక్టరీ'కి సంగీతం అందించిన కబీర్ రఫీ అందించిన నేపథ్య సంగీతం ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలుస్తుంది. స్ట్రీమింగ్ ప్లాట్‌ఫారమ్, విడుదల తేదీ త్వరలో ప్రకటించబడతాయి. ఈ సందర్భంగా జరిగిన పాత్రికేయుల సమావేశంలో నటుడు, కొరియోగ్రాఫర్ ఆటా సందీప్ మాట్లాడుతూ.. 'ఆ గ్యాంగ్ రేపు' షార్ట్ ఫిల్మ్‌గా వైరల్ అయ్యింది. దాని రెండో భాగంలో నేను నటించాను, అది కూడా బాగా హిట్టయ్యింది. 'ఆ గ్యాంగ్ రేపు 3' కోసం కూడా అడిగారు, కానీ నేను ఒప్పుకోలేదు. నేను కొరియోగ్రాఫర్‌గానే ఉండాలనుకుంటున్నాను. ఇంత బోల్డ్‌గా ఉన్న పాత్రను చేయాలనుకోలేదు. అందుకే ఈ సినిమా చేయలేదు. చాలా కారణాలతో ఈ సినిమా చేయలేదు. ఈ టీమ్‌తో నాకు చాలా మంచి స్నేహం ఉంది. ఫీచర్ ఫిలిం చేసి, కథ నచ్చి ఓటీటీ కోసం మంచి ప్యాషన్‌తో ఈ సినిమా చేశారు. ఈ ట్రైలర్ చాలా బోల్డ్‌గా ఉంది. నేడు సమాజంలో జరుగుతున్న పరిణామాలను కూడా ఈ సినిమాలో దర్శకుడు చర్చిస్తున్నాడు.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332